Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 75 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 16-3-2025 పేజీలు : 12 వెల : 2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# రెండోసారి నేనే సీఎం

- స్టేచర్ కాదు.. నాకు స్టేట్ ఫ్యూచర్ ముఖ్యం

- మొదటిసారి బిఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓటేశారు
- రెండోసారి మా అభివృద్ధిని చూసి జనం ఓట్లేస్తారు
- ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం డీలిమిటేషన్‌లో
- దక్షిణాది నష్టపోకుండా ప్రయత్నాలు చేస్తున్నాం
- మీడియాతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పదేళ్ల పా టు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంద ని, రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్టేచర్ కాదు, స్టేట్ ఫ్యూచర్ తనకు ముఖ్యమని ఆయన వెల్లడించారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ఈసారి బిఆర్ఎస్ మీదున్న వ్యతిరేకతతో కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపించారన్నా రు. రెండోసారి మా మీదున్న ప్రేమతో, తాము చే సిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారని ఆ యన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో భాగంగా ఇ చ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లు అని, 25 లక్షల పైచిలుకు లబ్ధిదారులకు రుణమాఫీ జరిగిందని సిఎం అన్నారు.

2



# నా ఫొటోలు మార్ఫింగ్ చేశారు..

- ఇక వదిలేది లేదంటూ

## మంత్రి మాస్ వార్నింగ్..

**హైదరాబాద్:** సోషల్ మీడియాలో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకుగురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నా చెల్లెళ్ల అనుబంధాన్నీ కొంతమంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను

మిగతా 2లో

# అసెంబ్లీలో పల్లా X భట్టి



**హైదరాబాద్:** తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి

మిగతా 2లో

# గ్రూప్-1 మార్కులు వెల్లడి

- టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో మెయిన్స్ మార్కుల జాబితా 24వ తేదీ వరకు
- రీకౌంటింగ్ దరఖాస్తులకు ఆహ్వానం నేడు గ్రూప్2 ఫలితాలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో గ్రూప్- 1 పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన ప్రొవిజినల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) విడుదల చేసింది. టిజిపిఎస్‌సి కార్యాలయంలో సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి చైర్మన్ బుర్రా వెంకటేశం గ్రూప్1 మెయిన్స్‌లో పేపర్ల వారీగా అభ్యర్థులు పొందిన మార్కుల జాబితాను విడుదల చేశారు. గత ఏడాదిలో జరిగిన గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యా రు.

టిజిపిఎస్‌సి అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ టిజిపిఎస్‌సి ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను

మిగతా 2లో



# ఇది ప్రజాపాలన కాదని ప్రజలను వేధించే పాలన : కెటిఆర్

**హైదరాబాద్:** ఇది ప్రజాపాలన కాదని ప్రజలను వేధించే పాలన అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలన దేశ రాజకీయ చరిత్రలోనే మాయని మచ్చ అని దుయ్యబట్టారు. ఆర్థిక పరిస్థితి మాకెందుకు తెలియదు, హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచుతాం అని ప్రగల్భాలు పలికారని, కానీ 15 నెలల పాలనలో ఊదు గాలింది లేదు.. పీరు లేసింది లేదని ధ్వజమెత్తారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ 420 హామీలను చూసి మోసపోయాయని ఎక్స్ వేదికగా విమర్శించారు. సగటున నెలకు రూ.10 వేల కోట్ల చొప్పున రూ.లక్ష 50 వేల కోట్లు అప్పు తెచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా ఒప్పుకుందని తెలిపారు. కానీ రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలేదు, రైతుబీమా ప్రీమియం కట్టలేదు, సాగునీళ్లు రాలేదు, పంటల కొనుగోళ్లు జరగడం లేదు,రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. కెసిఆర్ కిట్ ఆగింది, న్యూట్రిషన్ కిట్ మాయమైంది, దవాఖానాల్లో మందులు లేవు, వరంగల్ దవాఖాన

మిగతా 2లో



2

# కృష్ణా జలాల పాపం కాంగ్రెస్‌దే

# సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి: ఎంఎల్‌సి కవిత



2



# సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే మా కార్యకర్తలే చూసుకుంటారు

- మంత్రి కోమటిరెడ్డి

2లో

# దేశంలో కుల గణన చేయాలి : మాయావతి



2లో

# రెండోసారి నేనే సీఎం

మా పనిమీద ఉన్న నమ్మకంతో ధైర్యంగా ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని మరోసారి ఆయన స్పష్టం చేశారు. ఒక్క కుటుంబంలో నలుగురు ఉన్న రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి అని వాళ్లే మమ్మల్ని కచ్చితంగా గెలిపిస్తారని ఆయన అన్నారు. వాళ్లు ఇప్పుడు మౌనంగా ఉన్నా తప్పకుండా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తారని సిఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. జనాభా లెక్కల గురించి జిల్లా జిల్లా కలెక్టర్‌లను కేంద్రం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2026 లో పూర్తి చేసి 2027 లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారన్న అంచనా ఉందని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా కేంద్రం డిలిమిటేషన్‌కు సమాయత్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. అందుకే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా తమ ప్రయత్నాలు చేస్తున్నామని సిఎం రేవంత్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు తానేం చెప్పానో అదే జరిగిందని, భవిష్యత్‌లో కూడా తాను చెప్పబోయేదే జరుగుతుందని సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో కెసిఆర్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో అసలు కింద రూ.88,591 కోట్లు చెల్లించగా, మిత్తి (వడ్డీ) కింద రూ.64,768 కోట్లు కలిపి మొత్తం లక్షా 53 వేల కోట్లు చెల్లించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో రూ.4682 కోట్లు మాత్రమే అప్పు చేశామని పేర్కొన్నారు. తాము చేసిన అప్పుల్లో, ఆయన చేసిన అప్పుల గురించే ఎక్కువ ఖర్చు చేశామన్నారు. తాను పారదర్శకంగా ఉండాలని అనుకుంటున్నానని, అబద్దాల పునాదుల మీద రాష్ట్రాన్ని నిలబెట్టమని అన్నారు. మా బాసులు ప్రజలేనని, మా బాసులు ఫాం హౌస్‌లో లేరని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం జరిగిన చర్చలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అప్పులు చేసి పాలన చేస్తున్నారన్న బిఆర్‌ఎస్ విమర్శలను తిప్పికొడుతూ ముఖ్యమంత్రి ఎవరు ఎంత అప్పు చేశారు, వాటికి వడ్డీ ఎంత చెల్లించామనే అంశాలపై వివరణ ఇచ్చారు.

**ప్రధానిని పెద్దన్న అంటే తప్పేంటి..?**

ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికైనా ప్రధాని పెద్దన్నలాంటి వాడేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. తాను పెద్దన్న అన్నది వాస్తవమని, ఆ విషయం రికార్డుల్లో కూడా ఉందని దీనిపై అనసవర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కలిసే సంస్కారం మీకు లేకపోవచ్చు, కానీ తనకు ప్రధానిని కలిసే సంస్కారం ఉందని చెప్పారు. 32 సార్లు కాకుంటే 300 సార్లు ఢిల్లీకి పోతానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తూనే ఉంటానని అన్నారు. కిషన్ రెడ్డితో సహా అందరూ కేంద్ర మంత్రులను కలిశానని ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు. ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ వెళ్లారు అంటూ బీఆర్‌ఎస్ పార్టీ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తాను దేని కోసం ఢిల్లీ వెళుతున్నానో వాళ్లకు తెలియదా అంటూ చురకలు వేశారు. సీఎం అయిన తర్వాత ఇప్పటి వరకు 32 సార్లు ఢిల్లీ వెళ్లాను, భవిష్యత్‌లో 300 సార్లు వెళతానంటూ సిఎం రేవంత్ రెడ్డి విస్పష్టం చేశారు. ఇప్పటికే 3 సార్లు ప్రధాని మోదీని కలిశానని, అందరు కేంద్ర మంత్రులను కలిశానని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను కూడా కలిసినట్లు స్పష్టం చేశారు.

**గోళీలు ఆడుకోవటానికి ఢిల్లీ వెళ్లటం లేదు**

తాను గోళీలు ఆడుకోవటానికి ఢిల్లీ వెళ్లటం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాల కోసం రాష్ట్రానికి రావాల్సిన వాటా నిధులు, పనుల కోసం వెళ్లినట్లు స్పష్టం చేశారు. అలాగే ఢిల్లీ వెళ్లి ఊరికే తిరిగి రాలేదని, ఢిల్లీ నుంచి సాధించింది ఎంతో ఉందని వివరించారు. ఢిల్లీకి వెళ్లి కేసుల మాఫీ గురించో, చీకట్లో కాళ్లు పట్టుకోవడానికో తాను వెళ్లలేదంటూ చురకలు అంటించారు. ఢిల్లీ వెళ్లిన తర్వాతే వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది నిజం కాదా, రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులు టెండర్ల వరకు వచ్చింది నిజం కాదా అంటూ ప్రతిపక్షాల విమర్శలను రేవంత్‌రెడ్డి తిప్పి కొట్టారు. రాష్ట్రానికి నాలుగు వేల కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ అప్పులు తీసుకొచ్చింది నేను కాదా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ల్యాండ్స్‌ను సాధించింది నేను కాదా అంటూ సభ ద్వారా బిఆర్‌ఎస్ పెద్దలను నిలదీశారు. పదేళ్లు కేసీఆర్ సీఎంగా ఉండి సాధించలేనిది తాను సాధించానని పేర్కొన్నారు.

160 ఎకరాల ఆర్మీ భూములను తెలంగాణకు అప్పగించారని, దీనికి కృతజ్ఞత చెబితే తప్పేంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ను కలిసి హ్యాండ్ లూం ఇనిస్టిట్యూట్ తీసుకొచ్చానని, వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ పెండింగ్ నిధులను తీసుకొచ్చానని, జహీరాబాద్ నిమ్స్‌కు రూ.1200 కోట్లు తీసుకొచ్చిన విషయాన్ని సభలో సిఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లటం వల్లే కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధించానని, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ దిశగా వెళుతున్నామని, మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ నిధుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

భారత్ సమ్మిట్ కు 100 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని, తెలంగాణ రైజింగ్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందు కోసం కేంద్రం నుంచి చాలా అనుమతులు రావాల్సి ఉందని, దీని కోసమే ఢిల్లీ వెళుతున్నట్లు వివరించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కాలంలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు సార్లే శాసనసభకు వచ్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే ఆయనకు జీత భత్యాల కింద ప్రభుత్వం నుంచి 15 నెలలకు రూ.57.87 లక్షలు చెల్లించిందని గుర్తు చేశారు.

శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై సిఎం ప్రసంగిస్తూ గజ్వేల్ ఎమ్మెల్యే హోదాలో 15 నెలల వ్యవధిలో కేవలం రెండు సార్లే అసెంబ్లీకి కెసిఆర్ వచ్చారని, ప్రభుత్వం నుంచి వేతనం అంతుకుంటున్నప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం కెసిఆర్‌కు లేదా అని ప్రశ్నించారు.

సభకు వచ్చి విలువైన సూచనలు చేసి ప్రభుత్వానికి సహకరించకుండా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని రేవంత్‌రెడ్డి అన్నారు. కేవలం తాను జీత భత్యాల గురించి మాత్రమే చెప్పానని, ఇంకా కెసిఆర్‌కు సంబంధించిన సెక్యూరిటీ, ఇతరత్రా అంశాల లెక్కల జోలికి వెళ్లడం లేదని అన్నారు. కెసిఆర్‌కు ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యుల నుంచే ముప్పు ఉందని, సెక్యూరిటీ లెక్కలు కలిపితే ఇంకా ఎక్కువే అవుతాయని అన్నారు. ఆయనకు ఇంటి పోరే ఎక్కువగా ఉందని, అందుకు నిత్యం ప్రభుత్వ భద్రత మధ్య కొనసాగుతున్నారని తెలిపారు.

బిఆర్‌ఎస్‌ను మార్చురీకి పంపారని అన్నానే తప్ప కెసిఆర్‌ను కాదు తాను అనని మాటలు అన్నట్టు కేటీఆర్, హరీశ్ రావు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు మార్చురీకి పంపారని అన్నానని, అయితే కెసిఆర్‌ను మార్చురీకి పంపాలని అన్నట్లు బిఆర్‌ఎస్ నేతలు నోటికొచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

తాను కేసీఆర్‌ను వందేళ్లు ఆయురారోగ్యాలతో బతకాలని కోరుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలని, ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కూడా కోరుకుంటున్నట్టు చెప్పారు. బిఆర్‌ఎస్ నాయకులు మాట్లాడితే స్టేచర్ స్టేచర్ అంటున్నారని చెబుతూ రేవంత్‌రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు.

నాకు మీ స్టేచర్ కన్నా తెలంగాణ ఫ్యూచర్ ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండినా, ఎవరైనా చచ్చిపోయినా తండ్రి, కొడుకు, మామా అల్లుండ్లు కలిసి డ్యాన్సులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్‌ఎస్ నేతల కళ్లలో పైశాచిక ఆనందం కనిపిస్తోందని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజలే తప్పు చేశారన్నట్టు బిఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేయడాన్ని రేవంత్‌రెడ్డి ప్రస్తావిస్తూ ప్రజలు కూడా 2022 నుంచి తమ నిరసన వివిధ రూపాల్లో తెలుపుతూనే ఉన్నారని, వీళ్ల ఆగడాలు తగ్గలేదని గుర్తించే తమకు అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు.

# గ్రూప్-1 మార్కులు వెల్లడి

పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను ఈ నెల 16 సాయంత్రం 5 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని కమిషన్ సూచించింది.

**రీకౌంటింగ్‌కు అవకాశం**

గ్రూప్ 1 మెయిన్స్‌లో అభ్యర్థులు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు టిజిపిఎస్‌సి అవకాశం కల్పించింది. అభ్యర్థులు టిజిపిఎస్‌సి వెబ్‌సైట్‌లో సోమవారం(మార్చి 10) నుంచి ఈనెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. నోటిఫికేషన్‌లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టిజిపిఎస్‌సి సూచించింది. మార్కుల షీట్‌లు డౌన్‌లోడ్, రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే.. అభ్యర్థులు 040 -23542185/040- 23542187 లేదా %ప్రవశ్రీజూ౲వంఎవ్ంజూంఎ.స్రశీజ.ఱఅ% ద్వారా సంప్రదించవచ్చని సూచించింది.

**నేడు గ్రూప్ 2 జిఆర్‌ఎల్ విడుదల**

షెడ్యూల్ ప్రకారం మంగళవారం గ్రూప్ 2 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) ప్రకటించనున్నది. ఆ తర్వాత ఈనెల 19 వరకు గ్రూప్- 3 సహా ఇతర పరీక్షల ఫలితాలను వెల్లడించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఈనెల 14న గ్రూప్- 3 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేస్తారు. వీటితో పాటుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈనెల 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల జనరల్ ర్యాంకింగ్ జాబితా ఈనెల 19న ప్రకటించనున్నారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాలు, 783 గ్రూప్ -2, 1,365 గ్రూప్ -3 పోస్టులతో పాటు 581 వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు గతంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను టిజిపిఎస్‌సి ఖండించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఈ నెల 5న టిజిపిఎస్‌సి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తప్పుడు వార్తలపై పోలీసులకు టిజిపిఎస్‌సి అధికారులు ఫిర్యాదు చేశారు. గ్రూప్-1 మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని కమిషన్ వెల్లడించింది. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు ఉంచుతామని, గ్రూప్-1 నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేసింది. ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని టిజిపిఎస్‌సి విజ్ఞప్తి చేసింది.

# కృష్ణా జలాల పాపం కాంగ్రెస్‌దే

- వాళ్ల నిర్లక్షం వల్లే నీటి పంపకాల్లో అన్యాయం
- తెలంగాణకు 299 టిఎంసిలు తాత్కాలిక
- కేటాయింపే అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్
- పచ్చి అబద్ధాలు వల్లె వేశారు చంద్రబాబు దగ్గర
- భోజనం చేసి తెలంగాణకు ద్రోహం చేశారు
- సెక్షన్ 3 ద్వారా 573 టిఎంసిలు సాధించింది
- కెసిఆరే మీడియాతో బిఆర్‌ఎస్ అగ్రనేత - హరీశ్‌రావు చిట్‌చాట్

**హైదరాబాద్ :** మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జ లాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్ల క్ష్యం వల్ల 299 టిఎంసిల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టిఎంసిల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ చావును సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీ డియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కెసిఆర్ చావు కోరుకోవడం తప్పు అని, అందుకే అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టిఎంసిల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్ రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్ దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఇఎన్‌సి అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పిజెఆర్ కొట్లాడారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకం చలేదని, తాము 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఎపి సిఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారని, కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కెసిఆర్ అని హరీష్‌రావు గుర్తుచేశారు. 573 టిఎంసిల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బిఆర్‌ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బిఆర్‌ఎస్ అని పేర్కొన్నారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం అని, కృష్ణా నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కెసిఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని తెలిపారు. హుజూర్‌నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# మండుటెండలకు.. సహజ సిద్ధమైన పానీయాలతో ఆరోగ్యానికి ఎంతోమేలు..



మార్చి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటలు అయ్యిందంటే ప్రజలు ఎండలను తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రతాపానికి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ప్రకృతి సహజసిద్ధంగా లభించే కొన్ని రకాల పానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే కొబ్బరి బొండం, చెరకురసం, వివిధ రకాల పండ్ల రసాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగానే నీటిశాతం ఎక్కువగా లభించే కీరదోసతో ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నందున ప్రజలు శీతలపానీయాలపై మొగ్గు చూపకుండా చెరకురసం, నిమ్మరసం, కొబ్బరిబోండాంతో పాటు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వాటిని తీసుకోవటం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**పోషకాల గని.. కొబ్బరి బోండాం,..**

ఎండాకాలంలో కొబ్బరిబోండాన్ని అమృత బాండంగా చెప్పుకోవచ్చు. కల్తీలేని కొబ్బరినీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఎండాకాలంలో వేసవి తాపం నుంచి తక్షణ ఉపశమనం పొందాలన్న, అలసట నుంచి తక్షణ శక్తిని పొందాలన్న తప్పనిసరి కొబ్బరినీళ్లు తాగాల్సిందే. మనిషి, అనారోగ్యానికి గురైతే గ్లూకోజ్ ఎక్కిస్తారు. గ్లూకోజ్‌లో ఉండే పోషకాలకంటే అధికంగా కొబ్బరిబోండంలో లభిస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పోషక పదార్థాలతో పాటు మనిషి శరీరంలో రోగ నిరోదక శక్తి పెరుగుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణం కొబ్బరి నీళ్లలో ఉంటాయి. కడుపులో అప్పుడప్పుడు వచ్చే మంటలను తగ్గించడానికి టానిక్‌లా పనిచేస్తుంది. మనిషి శరీరంలో లవణాల శాతాన్ని పెంచడానికి కూడా ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడుతాయి. కొబ్బరి బోండం కల్తీ చేయడానికి అవకాశంలేదు. కొబ్బరినీళ్లను ఎప్పుడైనా ఎవరైనా తాగవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. కొబ్బరిబోండంలో సోడియం, పొటాషియం, కాల్షియం, పాస్ఫరస్, ఐరన్, సల్ఫర్, క్లోరైడ్, ప్రోటీన్స్, ఇతర ఖనిజాలు పుష్కలంగానే ఉంటాయి. పాలలోని ప్రోటీన్ల కంటే అధికశాతం కొబ్బరి నీళ్లో ఎక్కువగా ఉంటాయని శరీరంలో లవణాలశాతం పడిపోయినప్పుడు కొబ్బరినీళ్లు తాగినప్పుడు లవణాల శాతం పెరిగే అవకాశం ఉంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. మూత్రపిండాల సమస్య ఉంటే కొంత మేరకు తగ్గించి శరీరానికి చల్లదనం ఇస్తుంది. మార్కెట్‌లో దొరికే వివిధ రసాయనలతో తయారు చేసిన చల్లని పానియాలకంటే వందరెట్లు ఆరోగ్యం పంచే కొబ్బరిబోండం మేలని అంటున్నారు.

**దివ్యౌషధం.. చెరుకు రసం..**

కల్తీలేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరిబోండం ఒకటికాగా, రెండోది చెరుకురసం. అనాధిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ప్రస్తుతం పల్లె, పట్టణం తేడాలేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగాఉన్నాయని, మండుటెండల నుంచి ఉపశమనంపొందేందుకు చెరుకు రసం ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు అంటున్నారు. చెరుకురసం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ పెరగడంతో పాటు ఎలాంటి వ్యాదులు దరిచేరవని ప్రతి ఒక్కరుక్రమంగా చెరుకు రసాన్ని తీసుకోవాలి.

**ఆరోగ్యధార.. కీర...**

మనకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ..అతితక్కువ ధరకు లభించే వాటిల్లో కీరదోస ఒకటి. ఇది వేసవితాపం నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోడ్లపక్కన, తోపుడు బండ్లపై లభించటంతో పాటు కూరగాల మార్కెట్‌లో కూడా కీర దోసకాయలు విరివిగా లభిస్తాయి. కీరదోసను భోజనంలో తీసుకోవడం ద్వార కూడాఎన్నో లాభాలున్నాయని వైద్యాధికారులు తెలియజేస్తున్నారు. కీరదోసతో ఎండ నుండి ఉపశమనం కలిగిస్తుందని కీరను తీసుకోవడం ద్వారా కొన్ని వ్యాదులు దరిచేరవని వైద్యాధికారులుంటున్నారు. కీరదోసతో ఉపయోగాలు ఎన్నో ఉన్నాయి.

# నా ఫొటోలు మార్ఫింగ్ చేశారు..

బీఆర్‌ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు.సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్‌ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

# ఇది ప్రజాపాలన కాదని ప్రజలను వేధించే పాలన : కెటిఆర్

నిర్మాణం నిలిపేశారు, టిమ్స్ దవాఖానల నిర్మాణం ఆపేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం మరమ్మతులు చేయకుండా.. రైతులకు సాగునీళ్లు ఇవ్వకుండా కన్నీరు పెట్టిస్తున్నారని, పాలమూరు రంగారెడ్డి పనులు పడావు పెట్టారని మండిపడ్డారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందక విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని, విషాహారం తిని ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లు.. తెచ్చిన అప్పులను 20 శాతం కమీషన్ల దండుకుని బిల్లులు చెల్లిస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలన దేశ రాజకీయ చరిత్రలోనే మాయని మచ్చ అని, రైతులు, రైతుకూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత, ప్రజలు, సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ 420 హామీలను చూసి మోసపోయాయరని అన్నారు.

# అసెంబ్లీలో పల్లా x భట్టి

మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు.

**2 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

గత ప్రభుత్వ హయాంలో (2014- నుంచి 2023 వరకు) 30మందికి పైగా వీసీలను నియమించినట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించా రు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు ఎం దుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్‌ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

# సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి : ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు నుద్దేశించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ కె.కవిత డిమాండ్ చేశారు. శనివారం శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్‌పై ఉపయోగించిన మాటలను ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని సూచించారు. మనమంతా కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం, ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుంది, గత ఐదారేండ్లు కాంగ్రెస్ వాళ్లు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నది అని కవిత వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని ఆమె విమర్శించారు. బిఆర్‌ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించలేమన్నారు.

# సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే మా కార్యకర్తలే చూసుకుంటారు : మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్:** ఇక నుంచి సోషల్ మీడియాలో ఎవరైనా ట్రోల్ చేస్తే తమ కార్యకర్తలే చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు.

శ్రీశైలంలో చిన్న మాట దొర్లితే సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా తనను ట్రోల్ చేశారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో అప్పులు, వడ్డీల లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారని అన్నారు. ఈ నెల 15 నెలల్లో తమ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4500 కోట్లే అని చెప్పారు.

# దేశంలో కుల గణన చేయాలి : మాయావతి

**హైదరాబాద్:** దేశంలో కుల గణన చేపట్టాలని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) అధినేత్రి మాయావతి కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ దశగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన మాయావతి కులగణన చేయాలని పునరుద్ఘాటించారు. సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిని విస్మరించకూడదని ఆమె సూచించారు. కులగణన చేయకుంటే అది సుపరిపాలన కాబోదని ఆమె అన్నారు. కులగణన చేయకపోవడంపై ఒక పార్లమెంటరీ కమిటీ కూడా అసంతృప్తి వ్యక్తం చేసిందని మాయావతి గుర్తు చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో 80 శాతం మంది బహుజనులు ఉన్నారని, ఇటువంటి చోట్ల కులగణన చాలా ముఖ్యమని ఆమె అన్నారు. మాయావతి మరొక ట్వీట్‌లో తనను ఒక ఉక్కు మహిళగా పేర్కొన్నారు. ఉక్కు మహిళ నాయకత్వంలోని బిఎస్‌పి మాటల కంటె చేతలకు ఎంత విలువ ఇస్తుందో ఉత్తర ప్రదేశ్ ప్రజలకు తెలుసునని మాయావతి పేర్కొన్నారు.

## అంత్యక్రియలలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



సత్యమేవజయతేనాగల్గిద్దనాగల్గిద్ద మండలం ధామర్ గిద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ పెద్దమ్మ తాజా మాజీ వార్డ్ సభ్యులు మల్లికార్జున్ తల్లి సరస్వతి ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని అంత్యక్రియలకు హాజరైనా పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పండరి నాథ్ మాజీ ఎంపీటీసీ శరణప్ప శివకుమార్ వీరన్న. బస్వారాజ్ భద్రప్ప గ్రామ నేతలు తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



సత్యమేవ జయతే/హత్నూర: మంద కృష్ణ మాదిగ,పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మొగులయ్య ఆధ్వర్యంలో శనివారం దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గందగల ప్రసాద్, మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ పై జస్టిస్ శమీన్ అక్తర్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక లో ఉన్న లోపాలను సవరించి దళితులు ఉండబడే 59 కులాలను ఏబీసీలుగా కాకుండా ఏబిసిడి నాలుగు గ్రూపుల విభజించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్3 ఉద్యోగ నియమాకారము భర్త చేయాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనియెడల ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నరసింహులు మాదిగ, గంగయ్య మాదిగ, రాజు మాదిగ, ఎల్లేష్ మాదిగ, రాజు మాదిగ, మల్లేష్ మాదిగ, అనిల్ కుమార్ మాదిగ, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ కుమార్ కూతురి ప్రధానం కార్యక్రమానికి హాజరై నూతన వధువుకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్ మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్ధూ, సురేష్, ప్రసాద్,జగప్ప,మాజీ ఉప సర్పంచ్ రాజిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు చింటూ నరేష్, రవి తదితరులు ఉన్నారు.

## మెదక్ ను చార్మినార్ జోన్ లో కలపాలి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ కౌడిపల్లి కాంగ్రెస్ కమిటీ జిల్లా కార్యదర్శి సయ్యద్ బాషా శనివారం మీడియాతో మాట్లాడారు. మెదక్ జిల్లా సిరిసిల్ల జోన్ లో ఉండడంతో జిల్లా యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతు లో ఉద్యోగాలకు నష్టం జరుగుతుందని. మెదక్ జిల్లా చార్మినార్ జోన్ కలపాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశంలో చర్చించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# కాంగ్రెస్ నాయకులారా డంప్ యార్డు కు ముందుకు రండి. లేదంటే మన భవిష్యత్ తరాలే చిదరిస్తాయి నర్సాపూర్







### - డంపింగ్ యార్డ్ హటావో బచావో అంటూ ధర్నా

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ ర్సాపూర్ పట్టణ కేంద్రంలో డంపింగ్ యార్డ్ హటావో నర్సాపూర్ బచావో ధర్నా కార్యక్రమంలో నర్సాపూర్ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ బిక్షపతి గారు మరియు వారి మిత్రబృందం ధర్నాలు కూర్చోవడం జరిగింది వారికి మద్దతుగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు వారి ధర్నాకు సంఘీభావం తెలియజేయడం జరిగింది అదేవిధంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ను ప్రజల అభిప్రాయం స్వీకరించకుండా నల్లవల్లి అడవిలోని 152 ఎకరాల్లో ఎంతో స్వచ్ఛమైన అడవి వాతావరణాన్ని కల్యుషధం చేయడం ఎంతవరకు న్యాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ప్రజల యొక్క ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని ఈ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ధర్నాలో పాల్గొని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తెలిసేలా కలిసికట్టుగా అందరం పోరాడాలని వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో %జీూజ% నాయకులు రైతు సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అనైతికం అని సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### జగదీష్ రెడ్డి సస్పెన్షన్ అనైతికం అని సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారంజగదీష్ రెడ్డి సస్పెన్షన్ అనైతికం.



సత్యమేవజయతేబినారాయణఖేడ్అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు సభాపతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దారుణం ప్రజా సమస్యలపై గొంతెత్తడం నేరమా.! కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుంది.తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలి కేసీఆర్ నాయకత్వం లో మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతాం. మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా గొంతెత్తిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.శనివారం స్థానిక నారాయణఖేడ్ లోని మహా రెడ్డి వెంకట్ రెడ్డి చౌరస్తాలో జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి నారాయణఖేడ్ నియోజక వర్గం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జగదీష్ రెడ్డి పైన తక్షణమే సస్పెన్సన్ ఎత్తివేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ విట్టల్,ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, సిద్ధూ, సురేష్, ప్రసాద్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు పోచయ్య, చింటూ నరేష్, శ్రీనివాస్, శీను, సాయిలు,గణపతి తదితర నాయకులు ఉన్నారు.

## ఎండుతున్న రేగొండి ,కొండాపూర్ వరి పంట రైతులకు నీళ్లు వదలాలని సిపిఐ (ఎం ల్) న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రంఇచ్చిన గీత మహేందర్.....



ఎండుతున్న రేగొండి ,కొండాపూర్ వరి పంట రైతులకు నీళ్లు వదలాలని సిపిఐ (ఎం ల్) న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రంఇచ్చిన గీత మహేందర్..... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల్ కొండాపూర్ మరియు రేగొండి కి చెందిన రైతుల వరి పంటలు నీరు అందక ఎండిపోతున్న విషయంపై స్థానిక జిల్లా అడిషనల్ కలెక్టర్ సి పి ఐ ఎం ల్ న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సి పి ఐ ఎం ల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ మాట్లాడుతూ కొండాపూర్ చెరువు కింద గల వరి పొలం దాదాపు 200 ఎకరాలలో సాగులో ఉంది. ప్రస్తుతం చెరువులో నీళ్లు లేకపోవడంతో నీరు అందకపోవడంతో సాగులో ఉన్న వరి పొలాలు మొత్తం కూడా ఎండిపోతూ ఉన్నాయి అని పేర్కొనడం జరిగింది. దానితోపాటు దాదాపు రెండు గ్రామాల్లో రైతులు ఈ వరుసగు పైన ఆధారపడి జీవన కొనసాగిస్తూ ఉన్నారని ఇప్పుడు వరి పంటకు నీరు అందకపోవడంతో దాదాపు ఈ రెండు వందల ఎకరాల పంట మొత్తం ఎండిపోతుందని పేర్కొనడం జరిగింది. ఈ రెండు గ్రామాల రైతులందరూ ఈ పొలాలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం రైతులందరూ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని దయచేసి వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానిక జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి రేపటి లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే రెండు గ్రామాల రైతులతో కలిసి సి పి ఐ ఎం ల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ,రైతులకు మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి వై గీత ,పీడీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూర యాదయ్య , పి డి స్ యూ జిల్లా సభ్యులు జైపాల్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులపై ప్రజాదర్బార్.

సత్యమేవ జయతే న్యూ స్/ నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులపై ప్రజా దర్బార్ ద్వారా తనిఖీ నిర్వహించారు. నర్సాపూర్ తాలూకా ప్రాంతంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ ద్వారా నిర్వహించిన పనులు కూలీల డబ్బులకు సంబంధించిన తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఎంపీడీవో ఏపీవో అంజిరెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.. సిపిఎం రాష్ట్ర కార్య దర్శి జాన్ వేస్లీ....

.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్టారెంట్లో సిపిఎం నాయకులు మీడియా సమావేశం జరిగింది సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ..జనాభా ప్రతి పదికన బడ్జెట్ కేటాయించాలి మేం ఎంతో మాకు అంత వాట లు కేటాయించాలి ఈనెల 19 ప్రవేశపెడితే బడ్జెట్లో కులాల ప్రతిపాదికన బడ్జెట్ ప్రవేశపెట్టాలి. జిల్లాలో ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగుదారు పేదలకు పట్టాలు ఇవ్వాలి. మోమిన్ పేట్ కేసరం లో ఉన్న హిలక్ వెంచర్ యజమాము రైతులు పొలాలకు పోకుండా దారులు మూసేసి దారివెంట పోకుండా అడ్డుకుంటున్నారుప్రభుత్వ భూమి చెరువులు కూడా ఆక్రమించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఇండ్లు లేని ప్రజలందరికీ ఇండ్లు ఇవ్వాలి ఇల్లు నిర్మించుకునే%శీ%దుకు పది లక్షల చొప్పున బడ్జెట్ కేటాయించాలి. రేషన్ కార్డులు ఇవ్వాలి 500వందలకే గ్యాస్ లు ఇవ్వాలి. అన్నారు ప్రతి గ్రామంలో మంచినీళ్ల సౌకర్యం కల్పించాలి ప్రతి వాడల్లో సీసీరోడ్స్ నిర్మించాలి పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలి కూలీలకు కలిసి వసతులు కల్పించాలి. జిల్లాలో అక్రమ మైనింగ్ చేస్తున్న యాజమాన్యంపై ఈ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు రాష్ట్ర బడ్జెట్లో బడ్జెట్



కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యనిచో ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకటరమణ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ జిల్లా నాయకులు వెంకటయ్య రామకృష్ణ శ్రీనివాస్ బుగ్గప్ప చంద్రయ్య సుదర్శన్ సతీష్ నవీన్ మంగమ్మ శ్రీనివాస్ లాలయ్య అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.... వికారాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి వికారాబాద్లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగింది. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించాము జరిగింది అని, ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ దరఖాస్తు చేసుకొని, ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో 26.03.2025న బహిరంగ వేలం వేయడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, తెలియజేయడం జరిగింది.

మరింత సమాచారం కోసం, వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు సెల్ నంబర్ 8712670012 ద్వారా సంప్రదించవచ్చు. ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్(%Facebook,X,Whatsapp%) మీడియాలో కూడా అందుబాటులో ఉంటాయి..ఆయన అన్నారు..

## అమెరికా అధ్యక్షుడు మరో సంచలన నిర్ణయం?



సత్యమేవజయతేబితెలంగాణ యఎస్ అధ్యక్షుడు ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 41 దేశాలకు పైగా ప్రజలకు ప్రయాణ ఆంక్షలు విధించాలని ఆయన భావిస్తున్నట్లు రాయిటర్స్ వార్తాసంస్థ తెలిపింది. దాని ప్రకారం.. అఫ్ఘాన్, పాకిస్థాన్, భూటాన్, మయన్మార్ వంటి అనేక దేశాలు ఆ జాబితాలో ఉన్నాయి. అయితే దీనిపై ఇంకా పూర్తి స్థాయి ఆమోదం రాలేదని, జాబితాలో స్వల్ప మార్పులు ఉండొచ్చని శ్వేతసౌధ వర్గాలు తెలిపినట్లు రాయిటర్స్ పేర్కొంది.

## రైతు భరోసాపై ముఖ్యమంత్రి స్పష్టత



సత్యమేవజయతేబితెలంగాణరైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందిస్తాం అని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అలాగే భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. అప్పుల కారణంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అందుకే మొదటి ఏడాదిలోనే రూ. 20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## రైతు భరోసాపై ముఖ్యమంత్రి స్పష్టత







సత్యమేవజయతేబితెలంగాణరైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందిస్తాం అని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అలాగే భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. అప్పుల కారణంగానే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అందుకే మొదటి ఏడాదిలోనే రూ. 20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## పెరుగుతున్న బంగారం, వెండి ధరలకు బ్రేక్.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..



బులియన్ మార్కెట్లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.

బులియన్ మార్కెట్లో పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరగుతున్న పరిణామాల ప్రకారం బంగారం వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్నాయి.. 24 క్యారెట్ల బంగారం 90వేలకు చేరువైంది.. తాజాగా.. పెరుగుతున్న గోల్డ్, సిల్వర్ ధరలకు బ్రేక్ పడింది.. ఆదివారం (16 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,200, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.89,670 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,03,000 గా ఉంది.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి..

బంగారం ధరలు..

హైదరాబాద్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,200, 24 క్యారెట్ల ధర రూ.89,670 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,200, 24 క్యారెట్ల ధర రూ.89,670 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,350, 24 క్యారెట్ల ధర రూ.89,820 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,200, 24 క్యారెట్ల ధర రూ.89,670 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,200, 24 క్యారెట్ల రేటు రూ.89,670 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,200, 24 క్యారెట్ల ధర రూ.89,670 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్లో కిలో వెండి ధర రూ.1,12,000

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,12,000

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.103,000 లుగా ఉంది.

ముంబైలో రూ.103,000 గా ఉంది.

## భారత దేశ రాజకీయ చాణక్యుడు కాన్షీరాం జయంతి, మరియు ధర్మ సమాజ్ పార్టీ ద్వితీయ వార్షికోత్సవం కేక్ కటింగ్ చేసిన ధర్మ సమాజ్ పార్టీ.జిల్లా కో కన్వీనర్ శ్రీనివాస్...



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా...ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "బహుజన రాజకీయ యుద్ధ వీరుడు మాన్య శ్రీ కాన్షీరాం" జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాన్య శ్రీ కాన్షీరాం గారి రాజకీయ యుద్ధ రీతిలో తెలంగాణలోని బీసీ ఎస్సీ ఎస్టీ లు రాజ్యాధికారం కోసం అమ్ముడుపోని సమాజాన్ని నిర్మించి కాన్షీరాం గారి ప్రేరణతో ముందుకు కదలాల్లని పిలుపును ఇవ్వడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాధికారం కోసం ధర్మ సమాజ్ పార్టీ పోరాటం అని వారు అన్నారు. సామ్రాట్ అశోక చక్రవర్తి రాజ్యాన్ని నిర్మించడమే కాన్షీరాం ఉద్యమానికి కొనసాగింపు కాన్షీరాం గారి కలను సాకారం చేయడానికే తెలంగాణ గడ్డ మీద ధర్మ సమాజ్ పార్టీ పురుడు పోసుకుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు శ్రీనివాస్, వెంకటేష్, మల్లికార్జున్ మండల కన్వీనర్లు యాదయ్య, శేఖర్, రాజారావ్ మరియు సతీష్, అశోక్ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం తాగి వ్యక్తి మృతి



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ నర్సాపూర్ మండలంలో మహ్మదాబాద్ గ్రామానికి చెందిన నీరుడి జైపాల్ తన భార్యతో గొడవ పడి డబ్బులు ఇవ్వకపోతే చనిపోతానని బెదిరించేవాడు. ఈ కార్యక్రమంలో శుక్రవారం జైపాల్ గడ్డి మందు తాగాడని నర్సాపూర్ మండల మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన నీరుడి జైపాల్ (35)నిన్న గడ్డిమందు తాగగా, ఈరోజు ఉదయం 5:50 కి గాంధిఆసుపత్రిలో మరణించాడు. భార్య హేమలత ( సౌందర్య),పిల్లలు సాతి 7 సంవత్సరాలు, రక్షత 5 సంవత్సరాల పిల్లలు. జైపాల్ బాగా మద్యం తాగి మృతి చెందారు. కుటుంబ సభ్యులు జైపాల్ ను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు

## మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి బిజెపి.. డాకర్ రాజశేఖర్....



సత్యమేవ జయతె వికారాబాద్ టౌన్... అక్రమంగా ఎర్రమట్టి తవ్వుతూ కొండలను మాయ%శీ% చేస్తున్న అక్ర మార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని బీజేపీ నాయకులు రాజశేఖర్. అన్నారు శనివారం వికారాబాద్ మండలం పులుసు మామిడి గ్రామ%శీ% లోని పరమేశ్వరి గుట్ట పరిధి లో పలు సర్వే నెంబర్ లు వికారాబాద్ రెవెన్యూ మండలం లోనికి వస్తుంది తహసీల్దార్ లక్ష్మి నారాయణ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు..

## అమెరికా అధ్యక్షుడు మరో సంచలన నిర్ణయం?



సత్యమేవజయతేబితెలంగాణ యఎస్ అధ్యక్షుడు ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. 41 దేశాలకు పైగా ప్రజలకు ప్రయాణ ఆంక్షలు విధించాలని ఆయన భావిస్తున్నట్లు రాయిటర్స్ వార్తాసంస్థ తెలిపింది. దాని ప్రకారం.. అఫ్ఘాన్, పాకిస్థాన్, భూటాన్, మయన్మార్ వంటి అనేక దేశాలు ఆ జాబితాలో ఉన్నాయి. అయితే దీనిపై ఇంకా పూర్తి స్థాయి ఆమోదం రాలేదని, జాబితాలో స్వల్ప మార్పులు ఉండొచ్చని శ్వేతసౌధ వర్గాలు తెలిపినట్లు రాయిటర్స్ పేర్కొంది.

# సోషల్ మీడియాలో హద్దులు మీరుతున్న జర్నలిస్టులు: సీఎం రేవంత్ రెడ్డి

### జర్నలిస్టు ముసుగులో ఉన్న వారిని గుడ్డలూడదీసి రోడ్ల మీద తింపిస్తా



హైదరాబాద్:సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ.. ఊరుకోన ని,సీఎం రేవంత్ రెడ్డి, స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ప్రజా జీవితంలో ఉన్నందు న ఓపిక పడుతున్నానని ఆయన అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులతో తిట్టించి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారని ఆయన హెచ్చరించారు. ఎవరి పడితే వాళ్ళు ఛానల్ పెట్టుకుని ఇష్టాను రాజ్యాంగ మాట్లాడితే వాళ్ల జర్నలిస్టులు అవుతారా? అని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి,అరెస్టు విషయంలో బీఆర్ఎస్ వైఖరిపై సీఎం మండిపడ్డారు.
ఇవాళ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీస్ లోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెటితే వాటిపై పోలీసులు కేసు పెట్టి ఇద్దర్ని అరెస్టు చేశారు.
దానికి బీఆర్ఎస్ నేతలకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో వాళ్లు పెట్టిన భాష ఓ సారి వినండి. జర్నలిస్టుల ముసుగులో మమ్మల్నీ మా ఇంట్లోని మహిళలపై ఇష్టారీతిలో తిట్టిస్తున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. ఆ భాష వింటే రక్తం మరుగుతుంది. కుటుంబ సభ్యులను అం తేసి మాటలు అంటుంటే మీరసలు మనుషులేనా? మీకు భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు లేరా?
మీ అమ్మనో, మీ చెల్లినో, మీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే మీరు వింటా రా? అని ప్రశ్నించారు. నా భార్య, బిడ్డను తిటుతుంటే నాకు నొప్పి అవుతుంది. కానీ ఓ ఆడబిడ్డను అవమానిస్తుంటే మీకు నొప్పికాదా? ఏ సంస్కృతి లో ఉన్నారు. ముఖ్య మంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. రాజకీయ జీవితంలో ఉన్నది మేము మమ్మల్ని విమర్శించండి. మా పని తీరుపై ప్రశ్నించండి అన్నారు..
ఆ రకమైన భాషను ఆడపిల్లలే రికార్డు చేయించి తమ ప్లాట్ ఫామ్ లపై పోస్టులు చేస్తే ఇది మంచి పద్ధతా అని నిలదీశారు. ఇలాంటి వారు కోర్టులకు వెళ్లి బెయిల్ తెచ్చుకుం టామనుకుంటున్నారేమో అవసరం అయితే చట్టాన్ని సవరిస్తామన్నారు. వీటిని క్షమించే ప్రసక్తే లేదని, ఉక్కుపాతరేస్తామని హెచ్చరించారు.

# 100 ఏళ్ల పురాతన రాజభవనం హొటల్‌గా.. టాటాతో కీలక ఒప్పందం!

రంగుల పండుగ అయిన హెూలీ శుభ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది రాష్ట్రానికి చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు. పరిశ్రమ, వాణిజ్య మంత్రి సంతాన చక్మా, పర్యాటక మంత్రి సుశాంత చౌదరి కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు..%దేశంలోని అనేక రాజభవనాలు 5, 7 నక్షత్రాల హెూటళ్ళుగా మార్చారు. కానీ నేటికీ ఇలాంటి రాజభవనాలు చాలా ఉన్నాయి. అలాంటి 100 సంవత్సరాల పురాతనమైన ప్యాలెస్ విధి మారబోతోంది. రాబోయే మూడు సంవత్సరాలలో దీనిని 5 నక్షత్రాల హెూటల్‌గా మార్చబోతున్నారు. దీని బాధ్యతను టాటా గ్రూప్ హెూటల్ కంపెనీ %×ఎజూ% తీసుకుంది. దీనిపై కంపెనీ రూ.250 కోట్లు ఖర్చు చేస్తుంది. ఇది ఎలాంటి రాజభవనం, ఎక్కడ ఉందో తెలుసుకుందాం. అలాగే, టాటా గ్రూప్ ఈ ఒప్పందం ఎవరితో చేసుకుందో కూడా తెలుసుకుందాం.100 ఏళ్ల నాటి పుష్పబంట ప్యాలెస్‌ను ప్రపంచ స్థాయి ఫైవ్ స్టార్ హెూటల్‌గా మార్చడానికి త్రిపుర ప్రభుత్వం శు క్రవారం ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్ (%×ఎజూ%)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయంలో రెండు పార్టీలు ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేశాయని రాష్ట్ర ముఖ్యమంత్రి మాణిక్ సాహా తెలిపారు. పుష్పబంట ప్యాలెస్‌లో ప్రపంచ స్థాయి ఫైవ్ స్టార్ హెూటల్‌ను ఏర్పాటు చేయడానికి తాజ్ గ్రూప్ యాజమాన్యంలోని ఐహెచ్‌సిఎల్ అనే యూనిట్‌తో కలిసి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మీడియాతో ఆయన తెలిపారు.
రంగుల పండుగ అయిన హెూలీ శుభ సందర్భంగా ఈ ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది రాష్ట్రానికి చారిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు. పరిశ్రమ, వాణిజ్య మంత్రి సంతాన చక్మా, పర్యాటక మంత్రి సుశాంత చౌదరి కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ప్రపంచ స్థాయి ఫైవ్ స్టార్ హెూటల్‌ను అభివృద్ధి చేయడానికి %×ఎజూ% ఒక రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే తొలిసారి అని సాహా అన్నారు. ప్రతిపాదిత హెూటల్‌కు తాజ్ పుష్పబంట ప్యాలెస్ అని పేరు పెడతామని, రాబోయే మూడేళ్లలో తాజ్ గ్రూప్ ద్వారా రూ.250 కోట్ల అంచనా వ్యయంతో దీనిని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే తాజ్ గ్రూప్ నుండి ఇంకా ఎటువంటి ప్రకటన రాలేదు. గతంలో టాటా గ్రూప్ హైదరాబాద్, రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లోని ప్యాలెస్‌లను హెూటళ్లుగా మార్చి విజయవంతంగా నిర్వహిస్తోంది.



# ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌ను నోరు మెదపకుండా చేసిన భారత్..!

ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌ను నోరు మెదపకుండా చేసిన భారత్..!
జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ కొనసాగుతున్న వాక్చాతుర్యాన్ని భారత రాయబారి పర్వతనేని హరీష్ తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ వాదనలు నిరాధారమైనవని, జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ఆయన మరోసారి స్పష్టం చేశారు. పాకిస్తాన్ తీవ్రవాద మనస్తత్వంపై పర్వతనేని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశం ఏదో ప్రపంచం మొత్తానికి తెలుసని హరీష్ ఫైర్ అయ్యారు.%పాకిస్తాన్‌ను మరోసారి ఐక్యరాజ్యసమితిలో నోరు మెదపకుండా చేసింది భారతదేశం. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పదే పదే లేవనెత్తడం వల్ల ప్రపంచం ముందు అవమానాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. అయినప్పటికీ తన కార్యకలాపాలను ఆపాడంలేదు. జమ్మూ కాశ్మీర్ గురించి మాట్లాడుతూనే ఉంది. తాజాగా జమ్మూ కాశ్మీర్, ఇస్లామోఫోబియాపై పాకిస్తాన్ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ వాదనలను ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ శుక్రవారం (మార్చి 14) తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశంలోని ఈ అంతర్భాగం పాకిస్తాన్‌లో భాగం కాబోదని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అని, ప్రస్తుతం ఉందని, ఎల్లప్పుడూ ఉంటుందని పర్వతనేని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ఇస్లామోఫోబియాను ఎదుర్కోవడానికి జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సమావేశంలో పర్వతనేని పాకిస్తాన్‌ను తీవ్రంగా విమర్శించారు. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ ఇటీవల చేసిన ప్రకటనపై భారతదేశం ఇచ్చిన ప్రతిస్పందనను చదివి వినిపించారు. "తన సాధారణ అలవాటు లాగే, పాకిస్తాన్ మాజీ విదేశాంగ కార్యదర్శి మరోసారి భారత కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ గురించి అనవసరమైన ప్రస్తావన చేశారన్నారు. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పదే పదే లేవనెత్తడం ద్వారా, ఈ ప్రాంతంపై వారి వాదన చెల్లదన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం సమర్థనీయం కాదని హరీష్ స్పష్టం చేశారు. 'పాకిస్తాన్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉండేది, ఉంటుంది.




ఎల్లప్పుడూ అలాగే ఉంటుందనే వాస్తవాన్ని మార్చిపోద్దు' అని ఆయన అన్నారు.పాకిస్తాన్ తన దేశంలో జరిగిన రైలు హైజాక్‌లో భారతదేశ పాత్ర ఉందని ఆరోపిస్తూ పాకిస్తాన్ చేసిన ఆరోపణలను శుక్రవారం భారతదేశం తోసిపుచ్చింది. ఆ తర్వాత భారత ప్రభుత్వం తరపున హరీష్ పర్వతనేని ఈ ప్రకటన చేశారు. భారతదేశం ఈ ఆరోపణలను తిరస్కరించింది. ప్రపంచ ఉగ్రవాదానికి నిజమైన కేంద్రం ఎక్కడ ఉందో ప్రపంచానికి బాగా తెలుసునని హరీష్ పేర్కొన్నారు. 'భారతదేశం వైవిధ్యం, బహుత్వానికి నిలయం. భారతదేశంలో 20 కోట్లకు పైగా ముస్లింలు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం జనాభాలో ఒకటి. ముస్లింలపై మతపరమైన అసహనం సంఘటనలను ఖండించడంలో ఐక్యరాజ్యసమితి సభ్యుడిగా భారతదేశం ఐక్యంగా నిలుస్తుంది. మతపరమైన వివక్షత, ద్వేషం, హింస లేని ప్రపంచాన్ని ప్రోత్సహించడం భారతదేశానికి ఎల్లప్పుడూ జీవన విధానంగా ఉందని హరీష్ పర్వతనేని ఐక్యరాజ్యసమితి సమావేశంలో అన్నారు. 1981 డిక్లరేషన్‌లో సరిగ్గా గుర్తించినట్లుగా, ఇస్లామోఫోబియాకు వ్యతిరేకంగా పోరాటం అన్ని రకాల మత వివక్షకు వ్యతిరేకంగా విస్తృత పోరాటానికి కేంద్రబిందువు అని మనం గుర్తుంచుకోవాలని పర్వతనేని హరీష్ అన్నారు. మతంతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి గౌరవంగా, భద్రతతో, గౌరవంగా జీవించగలిగే భవిష్యత్తు కోసం మనం కృషి చేద్దాం. మనం రాడికల్ మనస్తత్వం మరియు ఇస్లామోఫోబియాకు వ్యతిరేకంగా పనిచేయాలని హరీష్ పిలుపునిచ్చారు.

## తీగ లాగితే కదిలిన డొంక.. అమ్మాయిల అక్రమ రవాణా కేసులో వెలుగులోకి సంచలనాలు!




బంగ్లాదేశీయుల అక్రమ రావాణాపై %చీ×ూ, జుణ% ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్ బండ్లగూడ కేసులో తీగ లాగితే డొంక కదిలింది. బంగ్లాదేశ్ అమ్మాయిల అక్రమ రవాణాలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పక్కా ప్లాన్‌తో బంగ్లాదేశ్ నుండి అమ్మాయిలను బార్డర్ దాటిస్తున్నట్లు గుర్తించారు. ఇక్కడికి తీసుకు వచ్చాక వారి చేత చేయించే పనులు చూసి అధికారులే షాక్ అయ్యారు.
%బంగ్లాదేశీయుల అక్రమ రావాణాపై %చీ×ూ, జుణ% ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్ బండ్లగూడ కేసులో తీగ లాగితే డొంక కదిలింది. బంగ్లాదేశ్ అమ్మాయిల అక్రమ రవాణాలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పక్కా ప్లాన్‌తో బంగ్లాదేశ్ నుండి అమ్మాయిలను బార్డర్ దాటిస్తున్నట్లు గుర్తించారు. ఇక్కడికి తీసుకు వచ్చాక వారి చేత చేయించే పనులు చూసి అధికారులే షాక్ అయ్యారు.

బంగ్లాదేశీయుల అక్రమ రవాణా విషయంలో %చీ×ూ%, ఈడీ రంగంలోకి దిగాయి. ఇటీవల హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్, ఖైరతాబాద్, సనత్‌నగర్ ప్రాంతాల్లో 20మంది బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు కేసులు నమోదు చేసి విచారించగా.. బంగ్లాదేశ్ అమ్మాయిల అక్రమ రవాణాకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జాబ్ ఆఫర్ల పేరుతో బంగ్లాదేశ్ నుండి అమ్మాయిలను బార్డర్ దాటిస్తున్నట్లు గుర్తించారు. బంగ్లాదేశ్ నుంచి అమ్మాయిలను పని కోసం హైదరాబాద్ తీసుకొచ్చి వారితో కొన్ని ముఠాలు వ్యభిచారం చేయిస్తున్నట్లు తేల్చారు. ఈ కేసులో పలువురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ పోలీసుల సమాచారం ఆధారంగా %చీ×ూ% కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి ఎలా వస్తున్నారనే దానిపై ఎన్ఐఏ విచారణకు ఆదేశించింది. బంగ్లా యువకులు ఓలా, ఉబర్ డ్రైవర్లుగా పని చేస్తూ అమ్మాయిలను చెర వేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీరంతా భారత్‌కు వచ్చి ఆధార్ కార్డులను సంపాదించి భారత పౌరులుగా చలామణి అవుతున్నట్లు గుర్తించారు. మరోవైపు.. బంగ్లాదేశ్ యువతుల అక్రమ రవాణాపై ఈడీ అధికారులు కూడా దూకుడు పెంచారు. వ్యభిచారం ద్వారా సంపాదించిన డబ్బును నిందితులు పలు మార్గాల్లో బంగ్లాదేశ్‌కు తరలిస్తున్నట్టు గుర్తించింది. దాంతో.. మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది ఈడీ. బండ్లగూడలో నమోదైన కేసులో ఆస్తులను అటాచ్ చేశారు ఈడీ అధికారులు. హైదరాబాద్‌లోని ఏజెంట్ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. పేటీఎం వాలెట్‌లోని లక్షా 90వేల రూపాయలను సీజ్ చేసింది.

## స్టూడెంట్ వీసా రద్దు.. అగ్రరాజ్యం నుంచి వెనక్కి.. ఇంతకీ ఆమె చేసిన తప్పేంటి..?

అక్రమ వలసదారులను వెతికి మరీ వెనక్కి పంపిస్తున్న అగ్రరాజ్యం అమెరికా.. తాజాగా ఓ విద్యార్థిని వీసాను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. భారతీయ విద్యార్థి రజనీ శ్రీనివాసన్ వీసాను అమెరికా రద్దు చేసింది. కొలంబియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఈ భారతీయ విద్యార్థి హమాస్‌కు మద్దతు ఇస్తున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.
స్టూడెంట్ వీసా రద్దు.. అగ్రరాజ్యం నుంచి వెనక్కి.. ఇంతకీ ఆమె చేసిన తప్పేంటి..?
అక్రమ వలసదారులను వెతికి మరీ వెనక్కి పంపిస్తున్న అగ్రరాజ్యం అమెరికా.. తాజాగా ఓ విద్యార్థిని వీసాను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా అమెరికా వెనక్కి పంపుతున్న వారిలో ఎలాంటి పత్రాలు లేకుండా అడ్డదారుల్లో సరిహద్దులు దాటి అమెరికా చేరుకుని నివసిస్తున్నవారే ఉన్నారు. కొందరు మాత్రం స్టూడెంట్ వీసాపై వెళ్లి.. చదువు పూర్తయిన తర్వాత వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే తిష్టవేసినవారు కొందరున్నారు. మొత్తంగా అక్రమంగా అమెరికాలో ఉంటున్న భారతీయుల్లో అత్యధికంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి ఉత్తర, పశ్చిమ భారత రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. దక్షిణాది నుంచి వెళ్లేవారు చదువుకోసం స్టూడెంట్ వీసా (%ఖీ%1)పై, ఉద్యోగం కోసం %ఎ1దీ% వీసాపై వెళ్తుంటారు. డాక్యుమెంట్లు పక్కాగా ఉంటాయి. వీసా గడువు ముగిసేలోపే కొనసాగింపు తెచ్చుకోవడం.. కుదరకపోతే వెనక్కి వచ్చేయడం జరుగుతుంది. కానీ ఇప్పుడు అర్థాంతరంగా ఓ విద్యార్థిని వీసాను రద్దు చేయడమే కొత్త చర్చకు తెరలేపింది. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో Graduate School of Architecture, Planning and Preservation%లో "అర్బన్ ప్లానింగ్" అంశంపై పరిశోధన విద్యార్థి (%ూష్ణ%)గా ఉన్న రజనీ శ్రీనివాసన్ ఇప్పుడు వివాదాల్లో చిక్కుకున్నారు. ఆమె అహ్మదాబాద్‌లోని "సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీ (%జజూ%)"లో డిజైన్‌లో డిగ్రీ పూర్తి చేసిన తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో క్రిటికల్ కన్జర్వేషన్‌లో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించారు. అది కూడా ఫుల్‌బ్రైట్ నెహ్రూ, ఇన్‌లాక్స్ స్కాలర్‌షిప్‌లకు అర్హత సాధించి మరీ మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు.మాస్టర్స్ తర్వాత లక్ష్మీ మిట్టల్ సౌత్ ఏషియా ఇన్‌స్టిట్యూట్ సహాయంతో వలస పాలన అనంతర భారతదేశంలో ఆర్థిక వ్యవస్థల్లోని కుల హక్కుల కొనసాగింపు, పరివర్తన అంశాలపై రీసెర్చ్ కూడా చేశారు. అలాగే వాషింగ్టన్, %ణజ%లోని ఎన్విరాన్మెంటల్ కన్జర్వేషన్ అండ్ ప్లానింగ్ అడ్వొకసీ సంస్థలో ప్రాజెక్ట్ అసోసియేట్‌గా, దక్షిణాసియాలోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలకు క్షేత్ర పరిశోధకురాలిగా కూడా పనిచేశారు. అంత ప్రతిభావంతురాలు ఒక్క విషయంలో అమెరికా ప్రభుత్వానికి తీవ్ర ఆగ్రహం తెప్పించారు.
అమెరికా ప్రభుత్వం దృష్టిలో రజనీ శ్రీనివాసన్ చేసిన తప్పు ఒక్కటే. కొలంబియా యూనివర్సిటీలో జరిగిన పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొనడమే ఆమె చేసిన తప్పు. "హింస, ఉగ్రవాదం కోసం వాదిస్తున్నందుకు" రంజనీ శ్రీనివాసన్ వీసాను రద్దు చేసినట్లు ట్రంప్ సర్కార్ తెలిపింది. "ఉగ్రవాద సంస్థ 'హమాస్'కు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో పాలుపంచుకున్నారు" అంటూ ఆమెపై ప్రభుత్వం అభియోగాలు మోపింది. ఈ కారణంతో ఆమెను అరెస్ట్ చేసే అవకాశం సైతం ఉంది.
ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైనప్పటి నుంచి కొలంబియా విశ్వవిద్యాలయం పాలస్తీనా అనుకూల విద్యార్థుల నిరసనలకు వేదికగా మారింది. అమెరికా మొదటి నుంచి ఇజ్రాయిల్ పక్షాన నిలిచింది. పాలస్తీనాలో అధికారంలో ఉన్న 'హమాస్' సంస్థను ఉగ్రవాదులుగా అమెరికా పేర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో గత వారం, పాలస్తీనా సంతతికి చెందిన మాజీ కొలంబియా విద్యార్థి మహమూద్ ఖలీల్‌ను అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. గత ఏడాది యూనివర్సిటీ క్యాంపస్‌లో పాలస్తీనా అనుకూల నిరసనలకు ఖలీల్ ఆద్యుడని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ అభియోగాల నేపథ్యంలో అతడికి మంజూరు చేసిన గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాస హెూదా)ను కూడా ప్రభుత్వం రద్దు చేసింది. అలాగే, కొలంబియా యూనివర్సిటీని చెందిన మరో విద్యార్థిని లెకా కోర్డియా విద్యార్థి వీసా గడువు దాటినప్పటికీ అమెరికాలోనే ఉన్నందుకు ఆమెను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. ఆమె గత ఏడాది న్యూయార్క్‌లో పాలస్తీనా అనుకూల నిరసనల్లో పాల్గొన్నారు. తాజాగా రజనీ శ్రీనివాసన్ వీసాను మార్చి 5న రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.
డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మార్చి 10న దేశంలో అక్రమంగా ఉంటున్న వారి కోసం సెల్ఫ్ డిపోర్టేషన్ రిపోర్టింగ్ ఫీచర్‌తో కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (%జదీూ%) హెూమ్ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో నమోదు చేసుకుని తమంతట తాముగా అమెరికా విడిచి వెళ్లిపోతే.. వారు భవిష్యత్తులో చట్టబద్ధంగా అమెరికా తిరిగొచ్చే అవకాశం ఉంది. ఒకవేళ అలా చేయకపోతే.. అమెరికన్ అధికారులు వారిని కనిపెట్టి మిలటరీ విమానాల్లో వెనక్కి పంపిస్తారు. అప్పుడు వారు ఎట్టి పరిస్థితుల్లో అమెరికా తిరిగొచ్చేందుకు అవకాశం ఉండదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ఈ ప్రకటనతో రజనీ శ్రీనివాసన్ %జదీూ% యాప్‌ను ఉపయోగించి "స్వీయ బహిష్కరణ" ఆప్షన్ ఎంచుకున్నట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. ఆమె హింసను సమర్థించినట్టు తమ వద్ద ఎలాంటి ఆధారాలు ఉన్నాయన్నది మాత్రం చెప్పలేదు. రజనీ శ్రీనివాసన్ లాగార్డియా విమానాశ్రయంలో సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు కనిపిస్తున్న వీడియోను హెూంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ శుక్రవారం %శ%లో పోస్ట్ చేశారు.

సత్యమేవ జయతే


# ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఒక్కోటి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతన 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని సంకల్పించడమే కాకుండా, మంజూరు చేసింది. ఇందులో భాగంగా వివిధ రకాల డిజైన్లతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నమూనాలను ఇదివరకే ప్రజల్లో ప్రత్యేకించి లబ్ధిదారుల అవగాహన కోసం విడుదల చేయడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రులు ఇటీవలే ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతేకాక అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాలలో సైతం నమూనా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఇదివరకే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, దీంతోపాటు, నమూనా ఇందిరమ్మ ఇండ్ల మోడళ్లను పంపించి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ప్రజల అవగాహన కోసం ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లాకు




పంపిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని శనివారం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు, గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఉందని తెలిపారు

# బీసీ జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి.

**రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు**

**కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు పెంచాలి.**

**బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్.**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20000 కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు స్పష్టంగా ప్రకటించిందని, ఈ నెల 19వ



తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతుందని మొదటి బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో 9200 కోట్లు మాత్రమే కేటాయించిందని 60 శాతం ఉన్న బీసీలకు మూడు శాతం నిధులు కేటాయించిందని ఇందులో కూడా రెండు శాతమే నిధులు ఖర్చు చేసింది ఆయన తెలిపారు. గత బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణాంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారని ప్రస్తుతం బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన సందర్భంగా బీసీల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ కులగణన అనంతరం ఈమధ్య నియమించిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలో ఏవిధంగానైతే జనాభా ప్రకారం సామాజిక న్యాయం పాటించి బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించారో బడ్జెట్లో కూడా జనాభా దామషా ప్రకారం నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే కూడా ఇదే విషయం అనేక సభలలో పదేపదే చెప్తున్నందున వారి మాటను గౌరవించి బీసీల అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కట్టెకోలు దీపెందర్ కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, జక్కలి సాయిరాం, కంబాలపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేస్తాం

**మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మూడోస్థానం**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి**

రాజకీయాలలో మహిళలను ముందంజలో ఉంచేందుకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి విధంగా పనిచేస్తున్నామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లా మూడో స్థానంలో ఉందని తెలిపారు.
మహిళా కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలలో చోటు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.



మరికొందరికి త్వరలోనే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేసి సభ్యత్వం ఇచ్చేందుకు మెంబర్ షిప్ డ్రైవ్ చేపడుతున్నట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన విజయవంతం చేసే దిశగా పనిచేయాలని కోరారు. చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. దీనిపై త్వరలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి శ్రీలత రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జానకి, కందిమల్ల నాగమణి రెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, చింతపల్లి సదాలక్ష్మి, కార్యదర్శి జక్కలి లలిత,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, స్వరాజ్యలక్ష్మి , రుద్రమ్మ, నిర్మల, నవనీత, స్వరూపారెడ్డి, లింగమ్మ, కారింగు పల్లవి, లలిత, పందిరి రాధా, ఏ పద్మ, పావని, పరమేశ్వరి, సిహెచ్ .రంగమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్



నేడు ఆమనగల్లులో పార్వతీ రామలింగేశ్వర స్వామి దర్శనం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని భక్తుల కోరికలు తీర్చే భగవంతునిగా ప్రజలందరూ భావిస్తున్నారు కాబట్టే ప్రతి ఏటా జాతరకి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని ఆయన అన్నారు కోరిన కోరికలు తీస్తే మహిమగల దేవుడిగా జిల్లాలో ఆమనగలను రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రంలో బడుగు వర్గాలకు అధికారం దక్కేల దేవుడు ఆశీస్సులు ఇవ్వాలని ఆయన కోరారు .. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తిరుమలగిరి అశోక్, నాయిని భాస్కర్, చిరంజీవి, ఉపేందర్,గంట కృష్ణయ్య , పృథ్వి, అంజి గౌడ్, మతిన్ తదితరులు పూజలు పాల్గొన్నారు

# ఘనంగా స్ప్రింగ్ బోర్డు స్కూల్ వార్షికోత్సవం ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ అరుంధతి







పట్టణంలోని స్ప్రింగ్ బోర్డు అకాడమీ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం పోలీస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా
నల్లగొండ ఎంఈఓ అరుంధతి పాల్గొన్నారు ఎంఈఓ అరుంధతి మాట్లాడుతూ పట్టణంలోని స్ప్రింగ్ బోర్డు స్కూలు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తుందన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా చాలా అవసరం అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మకతను బయటికి తీయాలి అన్నారు. అనంతరం స్కూల్ యజమాన్యం ఎంఈఓ ను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్య గౌడ్ , టిఆర్టియుజిల్లా నాయకులు వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, ఆ స్కూల్ కరస్పాండెంట్ నాగాంజలి,శివ నాగరాజు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ అనేది జీవితాన్ని ఒక్క క్షణంలో మార్చివేస్తుంది

**ఈనెల సోమవారం 17న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో...**

**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు అందుకోనున్న...**

**ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్**



హైదరాబాద్: తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 2024 ఆగస్టు 19న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్) అవార్డ్స్ ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్ కి అవార్డు దక్కింది. ఈనెల సోమవారం 17న హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నాడు. గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరి ప్రశంసలు పొందాడు ముచ్చర్ల విజయ్. ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది ప్రజ సమస్యలను ఎత్తిచూపుతు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపుని తెచ్చాయని ఈ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందని ముచ్చర్ల విజయ్ తెలిపారు.



తెలంగాణ శాసన మండలి సమావేశాల్లో భాగంగా నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించడానికి విచ్చేసిన తరుణంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి..చిత్రంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , ఛీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , ఎమ్మెల్సీలు , తదితరులు ఉన్నారు.

# మార్చి 16నుంచి 23వరకు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగాభగత్ సింగ్ స్మారక విద్యార్థి, యువజన ఉత్సవాలను జయప్రదం చేయండి. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్




నేడు దోడ్డి కోమరయ్య భవనంలో విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ మార్చ్ 16 నుంచి 23 వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే భగత్ సింగ్ స్మారక ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ త్యాగాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయడానికి జంకుతున్నాయని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు భగత్ సింగ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వాళ్లను ఢిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి పాలక ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల నుంచి పూర్తిగా తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ముఖ్యంగా గంజయ్,డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తితో భగత్ సింగ్ చేసిన త్యాగంతో విద్యార్థుల యువకులు ముందుకు పోవాలని కోరారు. భగత్ సింగ్ ను చంపగలిగారేగాని అతని ఆశయాలను చంపలేరని భగత్సింగ్ ఆశయ సాధన కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థుల్లో కీ యువకుల్లోకి తీసుకెళ్ళడం కోసం భగత్ సింగ్ ఈ దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా పెట్టి తన జీవితాన్ని అర్పించడం జరిగింది. అందుకే ఒక వీరుని మరణం వేల గొంతులో విప్లవ నినాదం గర్జిస్తూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు యువకులు పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పాలకులు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు మరియు యువజన వ్యతిరేక విధానాలపై నిరుద్యోగులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాలా కోరి విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడం కోసం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జిల్లాలో టూ కె రన్, మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రచారం చేస్తూ జిల్లాలో సెమినార్ల ద్వారా మరియు రక్తధాన శిబిరాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలది కార్తిక్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, డివైఎఫ్ఐ నాయకులు పెద్ది రాము, రఘువరన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీతో లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్ రిలీజ్ డే వచ్చేసింది! దీన్ని ఎప్పుడు చూడొచ్చంటే..?



అమెరికన్ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో 3 గంటల పాటు సంభాషణ జరిపారు. ఈ పాడ్‌కాస్ట్ మార్చి 16న విడుదలైంది. ఫ్రిడ్‌మాన్ ఇది తన జీవితంలోని అత్యుత్తమ అనుభవాలలో ఒకటి అని పేర్కొన్నారు. ఇందులో భారతదేశం, ప్రపంచ రాజకీయాలు, ఇతర ముఖ్యమైన అంశాలు చర్చించబడ్డాయి. లెక్స్ ఫ్రిడ్‌మాన్ ముందుగా ఎలోన్ మస్క్, జెఫ్ బెజోస్ లాంటి ప్రముఖులను ఇంటర్వ్యూ చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అమెరికన్ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ జరిపిన పాడ్‌కాస్ట్ ఆదివారం (మార్చి 16) విడుదల కానుంది. ఈ విషయాన్ని లెక్స్ ఫ్రిడ్‌మాన్ ఎక్స్ అకౌంట్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీతో 3 గంటల పాటు సంభాషణ జరిపినట్లు లెక్స్ ఫ్రిడ్‌మాన్ తెలిపారు. ఇది తన జీవితంలో అత్యుత్తమ అనుభవాలలో ఒకటిగా అభివర్ణించారు. “నేను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో 3 గంటల పాడ్‌కాస్ట్ సంభాషణ చేశాను.ఇది నా జీవితంలో జరిగిన అత్యుత్తమ సంభాషణలలో ఒకటి. “ఇది రేపు ప్రసారం అవుతుంది” అని లెక్స్ పోస్ట్ చేశారు. ప్రధాన మంత్రి మోదీని ఇంటర్వ్యూ చేయడానికి పాడ్‌కాస్టర్ ఫ్రిడ్‌మాన్ గత నెలలో భారతదేశానికి వచ్చారు. తన పర్యటనకు ముందు, భారత చరిత్రతో సహా వివిధ అంశాలపై ప్రధానమంత్రి మోదీతో గంటల తరబడి సంభాషించడం పట్ల ఫ్రిడ్‌మాన్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

లెక్స్ ఫ్రిడ్‌మాన్ 2018 నుంచి పాడ్‌కాస్టింగ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు వివిధ రంగాలకు చెందిన అనేక మంది ప్రముఖ వ్యక్తులతో పాడ్‌కాస్ట్‌లు చేశారు. ఫ్రిడ్‌మాన్ కూడా ఒక అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త. అతను తన పాడ్‌కాస్ట్‌లో ఇంటర్వ్యూ చేసిన ప్రముఖ వ్యక్తులలో స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలోన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్, ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఉన్నారు. ఫ్రిడ్‌మాన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో 4.5 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్నారు.

## ఒకే నియోజక వర్గంలో ఒకరు ఎమ్మెల్యే.. మరొకరు ఎమ్మెల్సీ.. సర్దుకుపోతారా..?




పెద్దల సభలోకి అడుగు పెడుతున్న కావలి గ్రీష్మ ఎంట్రీతో ఆమె సొంత నియోజకవర్గం రాజాంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇక్కడ మొదటి నుండి ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ వర్గానికి... కావలి గ్రీష్మ వర్గానికి పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది.. ఎందుకో డీటేల్స్ తెలుసుకుందాం పదండి

కావలి గ్రీష్మ తల్లి కావలి ప్రతిభా భారతి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మొదటి మహిళ స్పీకర్‌గా పనిచేసిన నేత.. 1983 లో ఎన్. టి. ఆర్ ప్రోత్సాహంతో టిడిపిలో జాయిన్ అయిన ప్రతిభా భారతి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, స్పీకర్ గా, మంత్రిగా పనిచేశారు.. 2004, 2009, 2014 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు.. ఎచ్చెర్ల నుండి నాలుగు సార్లు గెలిచిన ప్రతిభా భారతి నియోజక పునర్విభజనలో భాగంగా ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి ఎస్సి జనరల్ అయిన రాజాం నియోజకవర్గంకి మారి అక్కడ నుండి పోటీకి దిగారు.. అలా నియోజకవర్గం మారి 2009, 2014 ఎన్నికల్లో రాజాం నుండి పోటీచేసిన ప్రతిభా భారతి ఓటమి పాలయ్యారు.. అయితే 2004లో ఎచ్చెర్ల నుండి 2009, 2014 ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం నుండి టిడిపి తరుపున ప్రతిభా భారతి, కాంగ్రెస్ నుండి కొండ్రు మురళీ వరుసగా మూడు సార్లు వేరు వేరు పార్టీల నుండి పోటీచేసి రాజకీయ ప్రత్యర్థులుగా మారారు.. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీచేసి కావలి ప్రతిభా భారతిపై గెలిచిన కొండ్రు మురళీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కూడా పనిచేశారు.. అలా అప్పటి నుండి ఇద్దరి మధ్య వైరం ఉప్పు నిప్పులా మారింది.. ఒకరంటే ఒకరికి పచ్చగడ్డి వేస్తే భగ్గమంటోంది.అయితే ఆ తరువాత జరిగిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో 2018 లో మాజీ మంత్రి కోండ్రు మురళీ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.. దీంతో బయటపోరు కాస్త ఇంటి రచ్చగా మారింది.. అయితే ఎట్టకేలకు 2019 ఎన్నికల్లో టిడిపి కొండ్రు మురళీకి టిక్కెట్ ఇవ్వడంతో రాజాంలో కొండ్రు మురళీ పోటీ చేసి వైసిపి వేవ్‌లో ఓటమి పాలయ్యారు%ా% ఆ ఎన్నికల తరువాత టిడిపి క్యాడర్ కి అండగా ఉంటూ అటు కాంగ్రెస్, ఇటు టిడిపి క్యాడర్ ను తన వైపు తిప్పుకుని రాజకీయాలు నెరుపుతూ వస్తున్నాడు. అలా తప్పనిసరి పరిస్థితుల్లో కావలి ప్రతిభ భారతి కూడా రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.. అయితే ఆ తరువాత కొద్దిరోజులకు సడెన్ గా ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు.. రాజాంలో విస్తృతంగా పర్యటించి తన పాత అనుచరులను కలిసి వారి మద్దతు అడుగుతూ హడావుడి చేశారు.. అంతేకాకు0డా 2024 ఎన్నికల్లో రాజాం టిక్కెట్ తన కుమార్తె గ్రీష్మకే ఇస్తున్నారని క్యాడర్ తో ప్రతిభా భారతి సమావేశాలు పెట్టడం, అలాగే గ్రీష్మ గ్రామాల్లో పర్యటించడం నియోజకవర్గ టిడిపి క్యాడర్లో ఆయోమయానికి గురిచేసింది.

ఈ నేపథ్యంలోనే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు రాజాంలో పర్యటించారు. ఆ పర్యటన వీరి మధ్య మరింత వివాదానికి దారి తీసింది.. ఆ టూర్ లో ఎవరికి వారే తమ ఆధిపత్యం చూపించుకునే ప్రయత్నం చేశారు.. అందుకోసం ఇరు వర్గాలు పెద్ద ఎత్తున ఫ్లెక్స్‌లు పెట్టి రాజాంను పసుపుమయం చేశారు.. అయితే గ్రీష్మ పెట్టిన ఏ ఫ్లెక్స్ లో కూడా ఇంచార్జిగా ఉన్న కొండ్రు మురళి ఫోటో లేకపోవడం, అదే ఫ్లెక్స్ లో మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఫోటో ఉండటం కొండ్రు వర్గానికి ఒకింత ఆగ్రహానికి గురి చేసింది. దీంతో కోండ్రు వర్గం రాజాం పట్టణంలో పలుచోట్ల గ్రీష్మ ఫ్లెక్స్‌లను చించేసి నానా హంగామా చేశారు.. ఇదే విషయం పై గ్రీష్మ కూడా కోండ్రు మురళీ వర్గం పట్ల అసహనం వ్యక్తం చేశారు.. మాజీమంత్రి కిమిడి కళా వెంకట్రావు నివాసం కావడం, గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా పనిచేయటంతో కళా వెంకట్రావుకి కూడా ఇక్కడ కొంత ఓటు బ్యాంక్ ఉంది..

ఈ పరిస్థితుల్లోనే కొండ్రుకి, కళా వెంకట్రావుకి గ్యాప్ ఉండటం, మరోవైపు తన రాజకీయ ప్రత్యర్థి అయిన గ్రీష్మ, కళాకి దగ్గరవ్వడం కొండ్రుకి ఏ మాత్రం మింగుడు పడలేదు.. నియోజకవర్గంలో పర్యటిస్తూ ఆర్థికంగా ఎంతో ఖర్చుచేసి క్యాడర్ కు అండగా నిలవడంతో పాటు తనకు అనుకూలంగా పార్టీని బలంగా తయారు చేసుకుంటే గ్రీష్మ ఇలా గ్రూప్స్ కట్టడం ఎంత వరకు కరెక్ట్ అని అప్పట్లో అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్ళారట కోండ్రు.. అలా మొత్తానికి ఏమైందో ఏమో కానీ సడన్‌గా గ్రీష్మ సైలెంట్ అవ్వడం, 2024 ఎన్నికల్లో కోండ్రు రాజాం టిక్కెట్ దక్కించుకొని ఆ ఎన్నికల్లో గెలవడం జరిగిపోయాయి. ఆ తరువాత ఇప్పటివరకు గ్రీష్మ కూడా నియోజకవర్గంలో వేలు పెట్టలేదు. అయితే ఇప్పుడు గ్రీష్మ ఎమ్మెల్సీగా ఎన్నిక అయిన నేపథ్యంలో మరోసారి వర్గ విభేదాలు తలెత్తి పార్టీ కార్యకర్తల్ని అయోమయానికి గురిచేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు ఆ పార్టీ నేతలు. ఏది ఏమైనా రాజాం నియోజకవర్గం ఇప్పటిలా ప్రశాంతంగా ఉంటుందా? లేక వేడెక్కుతుందో చూడాలి మరి .

# డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం

**దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయని**
**విపక్షాల తప్పుడు ప్రచారం**
**2009నాటి కాంగ్రెస్ విధానాలే**
**ఇంకా కొనసాగుతున్నాయి**
**బలవంతంగా హిందీని ఎక్కడా**
**రుద్దడం లేదు ఆధునీకరించిన**
**బేగంపేట రైల్వేస్టేషన్ త్వరలో**
**జాతికి అంకితం: కేంద్రమంత్రి**
**కిషన్‌రెడ్డి వెల్లడి**



హైదరాబాద్: డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం మాత్రమే అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని వెల్లడించా రు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానమే రాలేదని స్పష్టత ఇ చ్చారు. శనివారం రైల్వే ఎంజీ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి కిషన్ రెడ్డి బేగంపేట్ రైల్వే స్టేషన్ అభివృదిధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ త్రిభాషా పాలసీ అనేది కొత్తదేమీ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటీ నుంచి ఈ విధానం కొనసాగుతుందని తెలిపారు. నచ్చిన భాషలో చదువుకోవచ్చునని, దేశంలో ఎక్కడా హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదని వివరించారు. తమిళనాడులో త్రిభాషా వివాదం రగులుకోవడం,

రాష్ట్ర బడ్జెట్ లోగో నుంచి రూపాయి చిహ్నాన్ని స్టాలిన్ ప్రభుత్వం తొలగించిన అంశం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన నేపథ్యంలో కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల్లో కూడా మాతృభాషలోనే మాట్లాడుతారని అన్నారు. డీఎంకే ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దేశంలో నూతన విద్యా విధానం వచ్చాక మాతృభాషకు ప్రోత్సాహం ఇచ్చామని వివరించారు. అయితే తమిళనాడులో ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రజలను రెచ్చ కొట్టి అధికారం చేపట్టడం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలలో తమిళ భాష అభివృద్ధికి స్టాలిన్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ప్రాంతీయ భాషల్లోని సినిమాలు దేశ వ్యాప్తంగా మంచి ఫలితాలు అందిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనపై కొత్త నియమాలు రాలేదని, ఇంకా జనగణన జరగలేదని తెలిపారు. ఈ అంశంపై ఏబిసిడిలు తెలియని సీఎం రేవంత్ యుద్ధం చేసామని అంటున్నారని ఎద్దేవా చేశారు. దక్షిణ భారత ప్రజలు చైతన్యవంతులై అక్షరాస్యత పెరిగిందని, మీ పిచ్చి మాటలు నమ్మరని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే నమ్మరని కిషన్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : కిషన్‌రెడ్డి దిశానిర్దేశం

శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై బిజెపి ఎంఎల్‌ఎలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంఎల్‌ఎలతో కిషన్‌రెడ్డి శనివారం సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా గళమెత్తాలని సూచించారు. సభలో మాట్లాడే సమయంలో ఉపయోగించే భాష విషయంలో నిబంధనలకు విరుద్ధంగా కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకొని ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్రణాళిక చేసుకొని అసెంబ్లీలో మాట్లాడే విధంగా సన్నద్ధం కావాలని కిషన్ రెడ్డి సూచించారు.

ఆమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 90 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే జాతికి అంకితం చేయనున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బేగంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కొనసాగుతున్న మొదటి దశ ఆధునీకరణ పనులను పరిశీలించారు. కేంద్ర మంత్రితో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, కింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. కొత్త స్టేషన్ భవనం, ముఖద్వారం, ప్లాట్‌ఫామ్ ఉపరితల ఎత్తు పెంపు , 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్ట్‌లు, బుకింగ్ కౌంటర్లు, సైనేజీలు, వెయిటింగ్ హాల్ తదితర పనులు పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో మీడియాను ఉద్దేశించి కిషన్ రెడ్డి ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్రంలో రైళ్ల అభివృద్ధి భారీ స్థాయిలో రూపాంతరం చెందుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దశలవారీగా రూ.38 కోట్ల వ్యయంతో విమానాశ్రయ ప్రమాణాలకు సమానంగా స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన బేగంపేట అమృత్ స్టేషన్‌ను పూర్తిగా మహిళా సిబ్బందితో నిర్వహిస్తారని ఆయన అన్నారు. 2025%-%.26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్‌లో రూ. 5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విద్యుదీకరణ, కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ మొదలైన వాటితో సహా రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.39,300 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100 శాతం విద్యుదీకరణ జరిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో సికింద్రాబాద్‌లో 'కవచ్' పరిశోధన సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా అభివృద్ధి చేసిన కవచ్ టెక్నాలజీని దేశ వ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు

## రాజధాని అమరావతికి 300 బస్సులు ఏర్పాటు చేసిన టీటీడీ! ఎందుకంటే..?

వెంకటపాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి 27,000 మంది భక్తులు హాజరు కానున్నారు. టీటీడీ ఈవో శ్యామలరావు విస్తృత ఏర్పాట్లను వెల్లడించారు. 300 బస్సులను ఏర్పాటు చేశారు. పూల అలంకరణ, భక్తి సంగీత కార్యక్రమాలు, ప్రసాదాల పంపిణీతో కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.%వెంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27,000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టీటీడీ అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఆర్డీఏ పరిధిలోని వెంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు. సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు.అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 క్లట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కల్యాణానికి పూలమాలలు టిటిడి




గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి.

సాయంత్రం 5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు. శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు. శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5 వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## బాబోయ్ ఎండలు మండిపోతున్నాయ్..!



ఏపీలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. ప్రకాశం, అనకాపల్లి జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వేసవి తీవ్రత పెరుగుతుండటంతో, ప్రజలు మధ్యాహ్న సమయంలో బయటకు రాకుండా ఉండాలని, చల్లని పానీయాలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఏప్రిల్ రెండో వారంలో ఉష్ణోగ్రతలు మరింత పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు.%ఏపీలో రోజు రోజుకి ఎండ తీవ్రత పెరిగిపోతోంది. మండే ఎండలతో అడుగు బయటపెట్టాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఎండ తీవ్రతకు పలు జిల్లాల్లో 42 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతన్నాయి. ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాలలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి జిల్లా నాతవరం, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం తిమ్మాయపాలెం లోను 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు ఎక్కువేనని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.ప్రిల్ రెండవ వారానికి ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి, పార్వతీపురం మన్యం, పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాలలో ఎండ తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో రాష్ట్ర ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరం అయితే తప్ప మధ్యాహ్నం సయమంలో బయటికి రాకుండా ఉండాలని కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయటి పనులు చక్కబెట్టుకోవాలని సూచిస్తున్నారు.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకుర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలు న్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..**నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**బ్బురపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.

## చలో ఊటీ..

## రూ. 9వేలకే ఆరు రోజుల ట్రిప్. పూర్తి వివరాలు



వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా వేసవి సెలువులు ముగిసేందుకు సమయం దగ్గరపడింది. దీంతో చాలా మంది టూర్‌లకు ప్లాన్‌లు చేస్తున్నారు. మీలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేకంగా ఓ మంచి టూర్ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ టూర్ కర్ణాటకలోని పలు ప్రాంతాల మీదుగా సాగుతుంది. మొత్తం 5 రాత్రులు, 6 రోజులుగా ఈ ట్రిప్ సాగుతుంది. బెంగళూరు - ఊటీ - మైసూర్ పేరుతో తీసుకొచ్చిన ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..

**మొదటి రోజు:** టూర్‌లో భాగంగా తొలి రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లో టూర్ ప్రారంభమవుతుంది. యాత్రి నివాస్ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు, బషీర్‌బాగ్ నుంచి సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరుతుంది. రాత్రంతా ప్రయాణించి ఉదయం బెంగళూరు చేరుకుంటారు.

**రెండో రోజు:** రెండో రోజు బెంగళూరులో లోకల్ సైట్ విజిటింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా బుల్ టెంపుల్, లాల్ బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్ విజిటింగ్ ఉంటుంది. రాత్రి బెంగళూరులోనే బస చేయాల్సి ఉంటుంది.

**మూడో రోజు:** ఇక మూడో రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఊటీ బయలుదేరాల్సి ఉంటుంది. మధ్యాహ్నానికి ఊటీ చేరుకుంటారు. ఆ తర్వాత లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. దొడ్డపెట, బొటానికల్ గార్డెన్ చూడొచ్చు. భోజనం తర్వాత రాత్రి ఊటీలో బస ఉంటుంది.

**నాలుగో రోజు:** టూర్‌లో నాలుగో రోజు ఉదయం మైసూర్ వెళ్తారు. సాయంత్రానికి మైసూరు చేరుకుంటారు. అనంతరం బృందావన్ గార్డెన్ సందర్శన ఉంటుంది. రాత్రికి భోజనం, మైసూరులో బస ఉంటుంది.

**ఐదో రోజు:** ఐదో రోజు ఉదయం 7 గంటలకు మైసూరు లోకల్ సైట్‌సీయింగ్ ఉంటుంది. ఇందులో భాగంగా చాముండేశ్వరి ఆలయం, మైసూరు మహారాజ ప్యాలెస్, బిగ్ బుల్ టెంపుల్ చూడొచ్చు. అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణం మొదలవుతుంది. రాత్రి మైసూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది.

**ఆరో రోజు:** ఆరో రోజు తెల్లవారుజామున ఉదయం 06.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. దీంతో టూర్ ముగుస్తుంది.

**ధర విషయానికొస్తే..**

ఇక ఈ టూర్ ధర విషయానికొస్తే.. నాన్ ఏసీ బస్ ప్యాకేజీ పెద్దలకు రూ. 9,900, 5 నుంచి 12సంవత్సరాల పిల్లలకు రూ.7,920 ఉంటుంది. టూర్ ప్యాకేజీలో వోల్వో బస్సులో ప్రయాణం, నాన్ ఏసీ వసతి కవర్ అవుతుంది.

## యూరప్‌లోని ఆ రెండు దేశాలు ఉద్యోగులకు

# డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి..

యూరప్‌లోని స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ఉద్యోగులకు తీపి కబురు చెప్పాయి. భారీ వేతనంతో పనిచేసేవారికి డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. పూర్తి వివరాల కోసం ఇక్కడ చదవండి.అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు కొవిడ్-19 చాలా మందికి తమవారిని దూరం చేసి ఎనలేని బాధను మిగల్చడమే కాకుండా కొంత మందికి వర్క్ పరంగా కొంచెం రిలీఫ్‌ని ఇచ్చిందనే చెప్పాలి. కరోనా కారణంగా ఐటీ కంపెనీలన్నీ దాదాపు ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూమ్ ఆప్షన్ కల్పించింది. దీంతో చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆన్‌లైన్ వ్యవహారాలు చూసుకునేవారంతా ఇంటి నుంచే పని చేయడం మొదలెట్టారు. అయితే, ఇక్కడ కొంత మంది ఈ వర్క్ ఫ్రం హెూమ్ అవకాశాన్ని కూడా తమకు నచ్చిన విధంగా ప్లాన్ చేసుకోవడం ప్రారంభించారు. కరోనా టైమ్‌లో ఇంట్లో నుంచే పనిచేసినా తర్వాత తమకు నచ్చిన చోటుకు వెళ్లి హాయిగా వర్క్ చేస్తూనే వెకేషన్ ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారు.





అలా ప్రత్యేకంగా సెలవులు పెట్టకుండానే తమకు నచ్చిన ప్రదేశాన్ని చూసొస్తున్నారు. అలాంటి వారికే ఇప్పుడు యూరప్‌లోని రెండు దేశాలు డిజిటల్ నోమాడ్ వీసాలను జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు ఇకపై ఆయా దేశాలకు వెళ్లి మరీ తమ పనులు కొనసాగించుకోవచ్చు. ఆ విశేషాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

**డిజిటల్ నోమాడ్ వీసాలంటే..**

ఈ కొత్త వీసాల విధానంతో ఉద్యోగులు తమ సొంత దేశంలో కాకుండా ప్రపంచంలోని ఉత్తమ ప్రదేశాల్లో విహరిస్తూ పని చేసుకునే సౌలభ్యం ఉంటుంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే వర్క్ ఫ్రం అదర్ కంట్రీస్‌గా చెప్పుకోవచ్చు. అందుకు అనుగుణంగానే అనేక దేశాలు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి డిజిటల్ నోమాడ్ వీసాలను అందిస్తున్నాయి. తాజాగా ఆ జాబితాలో స్పెయిన్, పోర్చుగల్ చేరాయి. నివేదికల ప్రకారం 30 కన్నా ఎక్కువ దేశాలు పని చేసే నిపుణులకు, స్వయం ఉపాధి చేసుకునేవారికి ఈ 'డిజిటల్ నోమాడ్ వీసా'లను అందిస్తాయి. దీంతో సదరు వ్యక్తులు ఆయా దేశాల్లోని మారుమూల ప్రాంతాల నుండి కూడా పని చేసుకునేందుకు అనుమతిస్తారు.

**అదంత సులువేం కాదు..**

అయితే, డిజిటల్ నోమాడ్ వీసాలు పొందడం అంత సులువైన పనేంకాదు. అందుకు సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా కఠినమైనవనే చెప్పాలి. అందులో అతి ముఖ్యమైనది కనీస బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండటం లేదా ఆయా దేశాలను బట్టి మారే నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించడం. ఉదాహరణకు పోర్చుగల్‌ను తీసుకుంటే.. ఆ దేశంలో కనీస వేతనం కన్నా పర్యాటకులు నాలుగు రెట్లు సమానమైన నెలవారీ ఆదాయాన్ని కలిగి ఉండాలి. అలా ప్రస్తుత కరెన్సీ ప్రకారం లెక్కిస్తే నెలకు ఆ3,040 పోర్చుగల్‌లో సంపాదిస్తే అది మనవద్ద సుమారు ?2.7 లక్షలు కలిగి ఉండాలి. అలా మీరు కూడా ఆ రెండు యూరప్ దేశాల్లో ఎక్కడైనా విహరిస్తూ వర్క్ చేసుకోవాలనుకుంటే అందుకు సంబంధించిన విషయాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.

**స్పెయిన్ వీసా కావాలంటే..**

స్పెయిన్ అందించే డిజిటల్ నోమాడ్ వీసా పొందాలనుకుంటే వారు స్వయం ఉపాధి కలిగి ఉండాలి. అందుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూపించాలి. ఫ్రీలాన్సర్లు వారి పనికి సంబంధించిన రుజువులను, ఆర్థిక వనరులను చూపించాలి. అలాగే స్పెయిన్‌లో కాకుండా ఇతర దేశాల్లో ఉన్న కంపెనీల్లో పనిచేసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వారికి రిమోట్‌గా పని చేయడానికి గల అనుమతులు ఉండాలి. స్పానిష్ సంస్థల నుండి గరిష్టంగా 20 శాతం సంపాదించే వారు కూడా ఈ వీసా పొందడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివసించని వారు, స్పెయిన్‌లో చట్టవిరుద్ధంగా నివసించని వ్యక్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**అక్కడ ఎంతకాలం ఉండొచ్చు..**

ప్రస్తుతం స్పెయిన్ ఈ వీసాలను ఒక ఏడాది కాలవ్యవధితో అందిస్తోంది. అయితే, ఒక వ్యక్తి స్పెయిన్‌లో టూరిస్ట్ వీసాపై ఉన్నట్లయితే వారు అక్కడి నుండే మూడు సంవత్సరాల పాటు ఉండేందుకు %ణచీఎ% కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత వారి వీసాను ఐదు సంవత్సరాల వరకు పునరుద్ధరించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. అది కూడా వారు ఏడాదిలో ఆరు నెలల పాటు స్పెయిన్‌లో ఉంటేనే అర్హులవుతారు.

**పోర్చుగల్ వీసా కావాలంటే..**

ఇక పోర్చుగల్ %ణ%8 డిజిటల్ నోమాడ్ వీసా కోసం ఎవరైనా స్వయం ఉపాధి పొందేవారు, ఫ్రీలాన్సర్లు, వారి పనికి రుజువును చూపించుకోగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిమోట్‌గా పని చేయడానికి అనుమతి ఉండే ఉద్యోగులై ఉండాలి. పోర్చుగల్ బయట ఉన్న కంపెనీల్లో ఉద్యోగి ఎవరైనా అప్లై చేసుకోవచ్చు. అలాగే యూరోపియన్ యూనియన్ లేదా యూరోపియన్ ఎకనామిక్ ఏరియాలో నివాసం ఉండని వారు కూడా ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు...

**అక్కడ ఎంత కాలం ఉండొచ్చు..**

పోర్చుగల్‌కు వలస వెళ్లాలని చూస్తున్న రిమోట్ కార్మికుల కోసం రెసిడెన్సీ పర్మిట్ కార్డ్ లేదా పాస్‌పోర్ట్ వీసాను అందిస్తోంది. అయితే, ఈ దేశం కూడా డిజిటల్ నోమాడ్ వీసాలను ఏడాది కాలవ్యవధితోనే అందిస్తోంది. మరోవైపు పర్మిట్ కార్డ్ రెండేళ్లపాటు చెల్లుబాటవుతుండగా దాన్ని మూడేళ్లకు పునరుద్ధరించుకునే వెసులు బాటు ఉంది. దీంతో మీరూ ఏదైనా కంపెనీలో పనిచేస్తూ భారీ జీతం పొందుతున్నవారైతే ఆలస్యం చేయకుండా ఈ వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

ఎడిటోరియల్

## దార్శనికుడు ఫాదర్ కొలంబో

ఫాదర్ అగస్టో కొలంబో (జననం 15 మార్చి 1927 మరణం 31 ఆగస్టు 2009) ఉత్తర ఇటలీలోని కోమో ప్రావిన్స్‌లోని కాంటూ అనే చిన్న పట్టణంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం లో జన్మించారు. 1952లో భారత దేశానికి బయలుదేరారు. పిఐఎంఇ (పొంటిఫికల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫారిన్ మిషన్స్) సంస్థ 1855 నుండి పని చేస్తోంది. ఆ సంవత్సరాల్లోనే భారతదేశంలోని సామాజిక అణచివేత గురికాబడినవారు బౌద్ధమతం, క్రైస్తవ మతం వైపు మొగ్గుచూపుతున్నారు. అగస్టో మూడు పారిష్‌లతో కూడిన ఖమ్మం డయోసెస్ (1988) స్థాపకుల్లో ఒకరు. భారతదేశంలో దాదాపు అరవై సంవత్సరాల మిషన్‌లో, అతను మతసంబంధమైన పనితోపాటు, దీనులకు, అభాగ్యులకు, కడుపేదవారి ప్రోత్సాహానికి అనేక కార్యక్రమాలను రూపొందించాడు.పేదలకు గృహాలు, సాంప్రదాయ చేతిపనుల ఉత్పత్తి , అమ్మకాలకు సహకార సంస్థలు, దళితుల భూములకు చట్టపరమైన రక్షణకు అతని నిబద్ధత, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా పోరాడటానికి గ్రామీణ బ్యాంకులు, కుష్టురోగులకు ఆరోగ్య సంరక్షణ, విద్య, అక్షరాస్యతను మొదలైనవి కల్పించుటలో కొలంబో బడుగు బలహీనర్గాలకు దగ్గర అయ్యారు. ఫాదర్ కొలంబో పేరు వినగానే వారిని ప్రత్యక్షంగా చూసిన వారికి నీతినిజాయితీ, క్రమశిక్షణ, సేవాగుణం, దయాగుణం, ప్రేమ, సహనం, మనుషుల్ని మనుషులుగా ప్రేమించడం లాంటి సుగుణాలు గుర్తుకొస్తాయి. ఫాదర్ కొలంబో తెలుగు నేలపై నిశ్శబ్ద సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో విజయం సాధించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. లక్షలాది మంది పేద విద్యార్థులకు విద్యని అందించడంతోపాటు ఎంతోమంది నిరుపేద, సామాజికంగా వెలివేయబడినటువంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను, దీనులను చేరదీసి వారికి సామాజిక, ఆర్థిక భద్రతను కల్పిస్తూ ఎన్నో వేల కుటుంబాలల్లో వెలుగులు నింపడం జరిగింది. ఫాదర్ కొలంబో ఒక వ్యక్తి సమాజంలో ఎంతైనా మార్పు తీసుకురాగలరు అని నిరూపించగలిగారు. వారు సైకిల్‌పైన గ్రామగ్రామాలని తిరుగుతూ గ్రామంలో ఉన్న చివరి పేదగుడిసె దగ్గరికి వెళ్లి వారితో దైవ సేవ చేస్తూనే పేదరిక నిర్మూలన ప్రణాళికలను రచిస్తూ, పేద రైతులకు సబ్సిడీ పైన విద్యుత్ మోటార్లు, డీజిల్ మోటార్లు ఇవ్వడం వారు తీసుకున్న వస్తువులకు నామమాత్రపు ధరని వాయిదా పద్ధతులలో వసూలు చేస్తూ అలా బావిలను త్రవ్వించటం, వ్యవసాయ అనుబంధ పరికరాల్ని అందించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర గ్రామాల్లో చేయటం జరిగింది. వారికి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారి పిల్లల్ని పాఠశాలలకు పంపే విధంగా ప్రోత్సహించేవారు. పేదలు గృహాలు నిర్మించుకోవడానికి రేకులను సహాయం చేయడం, ఇటుకలను కొనివ్వడం పేదల గృహ నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించేవారు. ఎంతో మంది పేదలు గుడిసెల్లో కాకుండా పక్కా ఇండ్లలో నివసించడానికి అతని ఆలోచనలు, అతను కల్పించిన సదుపాయాలు నేటికీ చెక్కుచెదరకుండా పేదలకు ఉపయోగపడుతున్నాయి. తను నిర్మించిన ఆసుపత్రులు నేటికీ పనిచేస్తున్నాయి. నిరుపేదల సంక్షేమానికి విద్యయే మార్గంగా అడుగులు వేసిన -కొలంబో విదేశీయుడు అయినా నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని చూపిస్తూ మన ప్రాంతవాసుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యడం కోసం కృషిచేశారు. వ్యక్తిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అనేది ఎంత వాస్తవమో, ఆ విధంగా మన ప్రాంతవాసులను మహోన్నతులుగా తీర్చిదిద్దుటకు కొలంబో సమాజం పట్ల ప్రేమ తో, అంకితభావంతో సేవచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు స్థాపించిన కళాశాలలో, పాఠశాలలో ప్రవేశాలకు ఎంతో పోటీపడేవారు. పేదలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యని పేదల స్థాయికి తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు ఫాదర్ కొలంబో కరుణాపురంలో జెఎన్‌జె కళాశాల విద్యానికేతన్ కళాశాల, పాఠశాల వరంగల్ మెడికల్ కళాశాల, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పాఠశాలలు, కళాశాల, యశ్వాన్తపూర్‌లో ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి పేదలకు, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం ద్వారా అక్కడ చదివిన ఎంతో మంది పేద విద్యార్థులు నేడు ఎన్నో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించడం జరిగింది. కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించి అతి తక్కువ ఫీజులు, పేదలకు ఫీజుల రాయితీలు కల్పించేవారు. ప్రతి సంవత్సరం 1700 మందికి పైగా గ్రామీణ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను సంపాదించడానికి సేవలందిస్తోంది. ఫాతిమా చారిటబుల్ ట్రస్ట్‌ని స్థాపించి దాని ద్వారా శాశ్వతంగా పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం. చిన్నతనం నుండే సామాజిక స్పృహ దైవభక్తి మెండుగా ఉండేవి. వారు నిర్మించిన బిల్డింగులు నేడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలుగా వేలాది మంది విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి.

# బాపూ! ఈ దుర్గతి బాపు!!



శాంతి, అహింసలే ఆయుధాలుగా సమరం సాగించి దేశ బానిసత్వ శృంఖలాలు పగులగొట్టి, స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మాగాంధీ ఆశయాలే భారత ప్రజల పంచప్రాణాలు. ఆ మహాత్ముని హత్యా సంఘటన చరిత్రలో చెరగని విషాదం. అటువంటి విషాద సంఘటనను పాఠ్యప్రణాళిక నుంచి తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం క్షమించరానిది. పైగా గాంధీజీ హత్యకు గురికావడం అందరికీ తెలిసిందేనని, అది మళ్లీమళ్లీ గుర్తు చేయవలసిన అవసరం లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంట్ వేదికగా ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ భావజాల ప్రభావం ఉందని తెలుస్తోంది. మహాత్ముడిని బలిగొన్నది ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ఘూట్సే అన్నది అందరికీ తెలిసిందే. యథారాజ తథా ప్రజ అన్నట్టు కేంద్రంలో పాలనలో ఉన్న పెద్దల ఆలోచనల బట్టే ఈ నిర్ణయాలు వెలువడుతుంటాయి. మరో ముఖ్యమైన సంఘటన కేరళలో నెయ్యట్టింకర పట్టణంలో గాంధేయవాది పి. గోపీనాథన్ అయ్యర్ విగ్రహాన్ని బుధవారం సాయంత్రం గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటిష్ పాలకులు కన్నా ఆర్ఎస్ఎస్ మరింత ప్రమాదకారి అని ఆరోపించారు. బిజెపిని మనం ఓడించగలం కానీ ఆర్ఎస్ఎస్ విషం లాంటిదనీ, దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇప్పటికే ఇది కేరళలో ప్రవేశించిందని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్, బిజెపి మద్దతుదారులకు కోపం తెప్పించి ఆయన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని నిరసన నినాదాలు చేశారు. తుషార్ గాంధీ ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. దీన్ని బట్టి గాంధీవాదానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఎలా చాపకింద నీరులా విస్తరిస్తోందో స్పష్టమవుతోంది. కమలనాథులకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చరిత్ర బొత్తిగా లేకపోయినా మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ సారథులైన గాంధీల కుటుంబ పెద్ద, ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను బద్ధ శత్రువులుగానే చూస్తున్నారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తమ ప్రియతమ నాయకులని, తమ ఆదర్శ పురుషులని చెప్పుకొంటుంటారు. కానీ గాంధీజీ అహింసా సిద్ధాంతానికి, నిరాయుధ విధానానికి విరుద్ధంగా మతోన్మాదంతో ముస్లిం మైనారిటీలు, దళితులను హింసాత్మకంగా అణిచివేయడానికి పాల్పడుతున్న సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి దారుణ సంఘటనలను దేశాధినేతగా ప్రధాని మోడీ బాహాటంగా ఖండించిన సందర్భాలు కనిపించవు.దీన్నిబట్టి గాంధీజీపై వారికి ఎంత భక్తిశ్రద్ధలున్నాయో తెలుస్తోంది. గాంధీ హంతకుడు నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడుగా మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి నాయకురాలు సాధ్వీ ప్రజ్ఞాసింగ్ కీర్తించడం, దాన్ని బిజెపి పెద్దలెవరూ ఖండించకపోవడం వాస్తవదూరం కాదు. 2022లో గాడ్సేను విమర్శిస్తూ ట్వీట్ చేశారన్న ఆరోపణపై గుజరాత్‌లోని వడ్గామ్ నియోజకవర్గ దళిత నేత జిగ్నేశ్ మేవానీని 2022 ఏప్రిల్ 20 రాత్రి అసోం పోలీస్‌లు అకస్మాత్తుగా అరెస్టు చేసి ఎక్కడికో తీసుకెళ్లడం అత్యంత వివాదాస్పదమైంది. పాలకులకు నచ్చని వారిని చట్టం ఏమైనా చేస్తుందనడానికి ఈ సంఘటన ఉదాహరణ. చివరికి న్యాయస్థానాలు కూడా మేవానీకి అండగా నిలవలేకపోయాయి. 2022 లోనే గాంధేయ వాదానికి సమాధి కట్టే మరో ప్రయత్నం జరిగింది. పార్లమెంట్ ఆవరణలో శాంతియుత ధర్నాలు, దీక్షలు చేపట్టరాదంటూ ప్రభుత్వం ఒక బులెటిన్ విడుదల చేసింది. వెంటనే ప్రతిపక్షాలు దీనిపై విరుచుకుపడ్డాయి. తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రి ఈ బులెటిన్‌ను, దానితోపాటు తన అభిప్రాయాన్ని ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ ఆవరణనుంచి గాంధీ విగ్రహాన్ని, రాజ్యాంగంనుంచి 19(1ఎ) అధికరణను తొలగించాలని గట్టిగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎంపిలకు నిరసనకు అవకాశం నిరాకరించినప్పుడు పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి తమ గోడు చెప్పుకొంటూ నిరసన ప్రదర్శనలు చేసుకునే హక్కు సభ్యులకు ఉండేది. దానిని కూడా నిరాకరించడం కంటే గాంధేయానికి సమాధి ఇంకేముందన్న తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. సభ అయినా, సమావేశం అయినా, మరే కార్యక్రమం అయినా ప్రజల హక్కులను కాలరాస్తున్నప్పుడు దానిని శాంతియుతంగా ప్రతిఘటించడం సహజం. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటంలో మహాత్మాగాంధీ ఆశ్రయించిన తిరుగులేని అహింసాయుధాలు ధర్నా, దీక్ష, సత్యాగ్రహం యావత్తు ప్రపంచానికే ఆదర్శమయ్యాయి. అలాంటిది దేశ శిఖరాగ్ర ప్రజాస్వామిక సంస్థ పార్లమెంట్ ఆవరణలోనే ధర్నాలు చేయరాదంటే గాంధీ మార్గాన్ని నియంత్రించడమే. వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగంలో 19వ అధికరణం ద్వారా హామీ కల్పించారు. శాంతియుతంగా, ఆయుధాలు లేకుండా సమావేశం కావడానికి, సభలు జరుపుకోవడానికి అవసరమైన స్వేచ్ఛను 19వ అధికరణ(బి) ప్రసాదించింది. అసోసియేషన్లు, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును 19వ అధికరణ (సి) నిబంధన సమకూర్చింది. దేశమంతటా స్వేచ్ఛగా తిరిగే హక్కును (డి) నిబంధన కల్పించింది. ఇప్పటికే మామూలుగా వినియోగించే విమర్శల పదాల మీద కూడా అన్‌పార్లమెంటరీ అని ముద్రవేసి ప్రతిపక్షాల గళంపై ఉక్కుపాదం మోపిన కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ బయట ప్రశ్నించే వారి గొంతును నిరంకుశ చట్టాల ద్వారా నొక్కివేయడం ఇదివరకే ప్రారంభమైంది. ఈ పరిణామాలన్నీ ప్రస్తుత పాలకులు గాంధేయ వాదానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 'మహాత్మా ! మమ్మల్ని క్షమించు' అని మానవతావాదులు, గాంధేయ వాదులు వేడుకోవడం తప్పమరేమీ లేదు.

# ప్రాంతాల మధ్య పునర్'విభజన'!



లోక్‌సభ స్థానాల పునర్విభజన చర్చ దేశంలో ఒక ప్రధాన ఎజెండాగా ముందుకొస్తున్నది. ముఖ్యంగా దక్షిణాదిలో ఈ విషయం మరింత ఆందోళనకు దారితీస్తున్నది. ఉత్తరాది, దక్షిణాదిల మధ్య ఒక పెను వివాదంగా మారబోతున్నది. ఇప్పటికే హిందీ భాష విషయంలో తమిళనాడులో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. మిగతా దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడులో లాగా ప్రతిఘటన లేకపోయినప్పటికీ హిందీకి అనుకూలత అయితే లేదు. ఇది ఇలా సాగుతుండగా, నియోజక వర్గాల పునర్విభజన విషయం ముందుకొచ్చి అన్ని వర్గాల ప్రజలను, రాజకీయ పార్టీలను కదిలించి వేస్తూన్నది.

పునర్విభజన పెరిగే స్థానాలను పరిశీలించిన తర్వాత దక్షిణాదిలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపైన తీవ్ర అనుమానాలు కలుగుతున్నాయి. అయితే, భారతీయ జనతా పార్టీ నాయకులు దక్షిణాదిలో లోక్‌సభ స్థానాలు తగ్గే అవకాశం లేదని, ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రకటిస్తున్నారు. కాని దీనికి ఎటువంటి ప్రాతిపదిక లేదు. ఇప్పటికీ లోక్‌సభ స్థానాల పునర్విభజన జనాభా దామాషా ప్రకారం జరగాలనేది రాజ్యాంగంలో పేర్కొన్న అంశం. దీని ప్రకారం జరిగితే దక్షిణాది రాష్ట్రాలు కొన్ని స్థానాలను కోల్పోతుండగా, ఉత్తరాదిలో ముఖ్యంగా నాలుగైదు రాష్ట్రాలు అనూహ్యంగా తమ స్థానాలను పెంచుకుంటున్నాయి. ఇప్పటికే ఆ రాష్ట్రాల స్థానాలు ఎక్కువ. అందువల్ల భారత ప్రధాని కాగలిగే నాయకులు ఎవ్వరూ దక్షిణాది రాష్ట్రాలనుంచి ఎన్నిక కావడం లేదు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికైన వాళ్లే ఇప్పటికీ ప్రధాన మంత్రులవుతున్నారు. ప్రత్యేక రాజకీయ కారణాల దృష్ట్యా పి.వి. నరసింహారావు, దేవెగౌడ ఇందుకు మినహాయింపు.ఇప్పుడు రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా 2026లో లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన 543 స్థానాలకు జరిగితే ఉత్తరప్రదేశ్ 80 స్థానాల నుంచి 91కి పెరుగుతుంది. బీహార్ 40 నుంచి 50, రాజస్థాన్ 25 నుంచి 31, మధ్యప్రదేశ్ 29 నుంచి 33కు పెరుగుతాయి. అదే విధంగా దక్షిణాదిలో తమిళనాడులో స్థానాలు 39 నుంచి 31కి తగ్గి 8 స్థానాలు కోల్పోతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ 42 నుంచి 34కు, కేరళ 20 నుంచి 12, కర్నాటక 28 నుంచి 26కు తగ్గుతాయి. నాలుగు దక్షిణాది రాష్ట్రాలు కలిపి 26 స్థానాలు కోల్పోతాయి.అంటే ఇప్పటికే ఉత్తరాదితో పోలిస్తే చాలా తక్కువ స్థానాలున్నాయి. దీనితో మరింత కిందికి పడిపోయే ప్రమాదమున్నది. రెండో అంచనా ఇంకా చాలా భయంకరంగా ఉండబోతున్నది. ఇప్పుడు అమలు జరుగుతున్న 1971 జనాభా లెక్కల ప్రకారం జరుగుతున్నాయి. ప్రస్తుతం జరగాల్సిన ఎన్నికల జనాభా లెక్కలు ఈ సంవత్సరం జరిగితే, అది 2026 జనాభా లెక్కలవుతాయి. దాని ప్రకారం మన దేశ జనాభా దాదాపు 140 కోట్లకు పైగా చేరబోతున్నది. అయితే ఈ జనాభా పెరుగుదల వల్ల లోక్‌సభ స్థానాలను పెంచితే ఆ సంఖ్య 848 పెరిగే అవకాశముంటుందని నిపుణులు భావిస్తున్నారు. దాని ప్రకారం వెళితే ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 143 స్థానాలు పెరిగి, 63 అదనంగా పొందుతుంది.బీహార్‌లో 40 నుంచి 79, రాజస్థాన్‌లో 25 నుంచి 50 పెరుగుతాయి. ఈ మూడు రాష్ట్రాల్లోనే దాదాపు 272 స్థానాలకు సంఖ్య చేరబోతున్నది. ఇదే వరుసలో తమిళనాడులో 10, ఆంధ్ర, తెలంగాణల్లో 12, కర్నాటకలో 13, కేరళలో ఒక్క సీటు కూడా పెరగడం లేదు. అక్కడ వందల్లో, ఇక్కడ పదుల్లో పెరుగుదల ఉంది. ఈ వ్యత్యాసానికి కారణం జనాభా పెరుగుదలలో తేడాలు. ఉత్తర భారతంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఉన్న సామాజిక, సాంస్కృతిక స్థితిగతులు దీనికి దోహదం చేశాయి. ఇటీవల దేశంలో పెరుగుతున్న మత దురహంకార ధోరణులు, కులవివక్ష, అణచివేత, హత్యలు ఎక్కువగా ఉత్తర భారతదేశంలోనే జరుగుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఉత్తర, దక్షిణ భారతాలలో పెరుగుతున్న ఈ వ్యత్యాసాలను గత 70 ఏళ్ల క్రితమే బాబా సాహెబ్ అంబేద్కర్ చక్కగా విశ్లేషించారు. ఉత్తరాది, దక్షిణాది మధ్య పెరిగే అసమానతలు అన్ని రంగాల్లో విస్తరించి చివరకు దేశ సమగ్రతకు భంగం కలిగిస్తాయనే విషయాన్ని ఆయన స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగ సభ సమయంలో కూడా అనేక భయాలు వ్యక్తమయ్యాయి. కానీ ఆ రోజు ఇతర విషయాలు ప్రధానం కావడం వల్ల ఈ విషయాలను ప్రధాన చర్చలోకి రాలేదు. కాని ఆ రోజే కొంత మంది ఉత్తరాది పెత్తనంపై, ఉత్తరాది దురహంకారంపై హెచ్చరించారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంత నిక్కచ్చిగా కొన్ని విషయాల గురించి మాట్లాడేవారో చూస్తే మనకు ఆశ్చర్యం కలుగక మానదు. ఆయన తన భాషా ప్రయుక్త రాష్ట్రాలు సమస్యలు సమాధానాలు అనే అంశంపై రూపొందించిన నివేదికలో సౌత్ వర్సెస్ నార్త్ అనే ఒక అంశం చాలా ముఖ్యమైనది. అది ఆయన రచనలలో మొదటి భాగంలో ఉంది. "ఉత్తరాది, దక్షిణాదిల మధ్య చాలా పెద్ద వ్యత్యాసమున్నది. ఉత్తరాది ప్రగతి నిరోధకం. దక్షిణాది ప్రగతిశీలం. ఉత్తరాది మూఢత్వం, దక్షిణాది హేతువాదం. దక్షిణాది విద్యలో పురోగతి, ఉత్తరాది వెనుకబాటుతనం. దక్షిణాది సంస్కృతి ఆధునికం. ఉత్తరాది సంస్కృతం ప్రాచీనం" ఈ మాటలు మనకు బాబా సాహెబ్ అంబేద్కర్ దార్శనికతను, ఆధునికతను సూచిస్తున్నాయి. దానికి ఆయన ఎన్నో ఉదాహరణలను ఇచ్చారు. అంతేకాకుండా చరిత్రకారుడు, రాజకీయవేత్త ఫణిక్కర్ మాటలను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ఆనాటికే ఉత్తరప్రదేశ్ సాగిస్తున్న రాజకీయ పెత్తనాన్ని ఫణిక్కర్ చాలా వివరంగా ఎత్తిచూపారు. అప్పటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ ముందు ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ అజమాయిషీ, జనాభా ఆధిక్యత వలన భవష్యత్‌లో దేశ ఐక్యత దెబ్బతింటుందని ఫణిక్కర్ హెచ్చరించారు.

మరొకరు చాలా ముఖ్యమైన జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు సి. రాజగోపాలచారి అన్నమాటలను కూడా అంబేద్కర్ ఈ వ్యాసంలో ప్రస్తావించారు. ఈ దేశం కేవలం ఒక సమాఖ్య కింద ఉండడం మంచిది కాదని, దక్షిణాదికి వేరుగా, ఉత్తరాదికి వేరుగా సమాఖ్యలు ఉండాలని, ఆ తర్వాత అది సమాఖ్యల కూటమిగా ఉండాలని సూచించారు. అట్లా లేకపోతే ప్రధాని, రాష్ట్రపతులు ఉత్తరాది నుంచే ఉంటారని, ఇది ఐక్యతకు మంచిది కాదని సూచించారు. అయితే ఇప్పుడు జరుగుతున్న పునర్విభజన విషయానికి దీనికి సంబంధమేమిటనే సందేహం వస్తుంది. దీనికి ఇప్పటి పునర్విభజనకు, అంబేద్కర్ అభిప్రాయాలకు, ఇప్పటి పరిస్థితికి కూడా సంబంధం ఉంది.ఇప్పుడు మనం ఎక్కువగా చర్చిస్తున్నది మధ్య భారత ఉత్తరాది రాష్ట్రాలు. ఇందులో ప్రధాన సమస్య జనాభా. అందుకే ఉత్తరాది పెత్తనం, ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్ రాజకీయ గుత్తాధిపత్యం పోవడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ కొన్ని సూచనలు చేశారు. అందులో మొదటిది ఉత్తరాది రాష్ట్రాల విభజన. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలను విభజించడం వల్ల దేశంలో సమతుల్యత వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే దేవెగౌడ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో ఉత్తరాదిలో మొదట విభజన జరిగి మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఉత్తరాఖండ్, బీహార్ నుంచి జార[illegible]ండ్, మధ్యప్రదేశ్ నుంచి చత్తీస్‌గఢ్‌లు నూతన రాష్ట్రాలుగా అవతరించాయి. అయితే బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించిన వాటిలో ఇవి కొన్ని మాత్రమే.బాబా సాహెబ్ అంబేద్కర్ ఉత్తరప్రదేశ్‌లో మూడు, బీహార్‌లో రెండు, మధ్యప్రదేశ్‌లో రెండు, మహారాష్ట్రలో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా ఒక భాష ఒకే రాష్ట్రం కాకుండా, ఒక భాష అనేక రాష్ట్రాలుండవచ్చునని ఆయన తెలిపారు. అట్లా చేసి ఉంటే ఉత్తరప్రదేశ్‌లో స్థానిక భాషలు, మధ్యప్రదేశ్‌లో స్థానిక భాషలు కనుమరుగయ్యేవికావు. అంతేకాకుండా ఈ పునర్విభజన విషయం ఇంతటి వివాదానికి దారి తీసేది కాదు. అంతేకాకుండా మరో పరిష్కార మార్గాన్ని సూచించారు. ప్రస్తుతం ఉన్న దేశ రాజధాని ఢిల్లీ ఎంత మాత్రం పరిపాలన సౌలభ్యం ఉన్న ప్రాంతం కాదని, అందువల్ల హైదరాబాద్‌ను రెండో దేశ రాజధానిగా చేయాలని కూడా ప్రతిపాదించారు. అంబేద్కర్ మొఘల్‌లు, బ్రిటిష్ వాళ్లు రెండు రాజధానులు ఏర్పాటు చేసుకున్నారని, అందువల్ల కొత్త ఏమీకాదని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఇటువంటి మనస్పర్ధలు రాకుండా ఉండాలంటే పునర్విభజనల సమయంలో సమస్యలు రాకుండా ఉండాలంటే దక్షిణాది, ఉత్తరాది మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలి. అందుకుగాను గతంలో రాజనీతి వేత్తలు, దార్శనికులు చూపిన పరిష్కారాల గురించి ఆలోచించాలి. అంతవరకు పునర్విభజన అనే అంశాన్ని వాయిదా వేయాలి. వాయిదా వేయడం కొత్తమీ కాదు. ఇందిరా గాంధీ, వాజ్‌పేయీ ప్రభుత్వం ఇటువంటి వైఖరినే అవలంబించారు.

## అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్.. ఎప్పటికప్పుడు లైవ్ వెదర్ అప్డేట్స్..




**న్యూఢిల్లీ:** శబరిమల అయ్యప్పస్వామి ఆలయ సమాచారాన్ని వాట్సాప్‌లో అందించడానికి అధికారులు 'స్వామి చాట్‌బాట్'ను తీసుకొచ్చారు. వాట్సాప్‌లో 6238008000 అనే నంబర్‌కు 'హాయ్' అని మెసేజ్ పంపిస్తే చాలు.. ఎప్పటికప్పుడు సమాచారాన్ని మీకు చేరవేస్తారు.అయ్యప్ప భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కేరళ ప్రభుత్వం టెక్నాలజీని అద్భుతంగా వాడుకుంటుంది. గతంలోనే అయ్యప్ప భక్తులకు అన్ని రకాల వివరాలు, సహాయ సహకారాలు అందించేందుకు వాట్సాప్ నెంబర్‌ని రిలీజ్ చేసింది. దీంట్లో భక్తులు ఏ రకమైన ఇబ్బందులు ఉన్నా వెంటనే కాంటాక్ట్ చేయొచ్చు. కొద్ది నిమిషాల్లోనే కాల్ సెంటర్ నుంచి ఆ భక్తులకి ఫోన్ కాల్ అందుతుంది.

ఇక ఇప్పుడు తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బాక్స్‌ని రిలీజ్ చేసింది. ఇందులో శబరిమల వెళ్లే భక్తులకు ఎప్పటికప్పుడు లైవ్ వెదర్ అప్డేట్స్ అందించనుంది. పత్తనంతిట్టా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఈ లైవ్ చాట్ రూపొందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమల చేరుకుంటారు. ట్రైన్ ద్వారా వచ్చినా, ఫ్లైట్ ద్వారా వచ్చినా.. శబరిమల కొండకు చేరుకునే వరకు లైవ్ అప్డేట్స్ అందుతూనే ఉంటాయి. దీనికోసం భక్తులు సింపుల్‌గా 6238008000 నెంబర్‌ని సేవ్ చేసుకొని వాట్సాప్ లో హాయ్ అని పంపిస్తే చాలు. వెంటనే ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ చాట్ బాక్స్ మిమ్మల్ని కొన్ని వివరాలు అడుగుతుంది. మీరు ఎక్కడి నుంచి బయలుదేరుతున్నారు%ొ% ఏ మార్గంలో వస్తున్నారు.. ఏ సమయానికి కొండకు చేరుకుంటారు? ఈ వివరాలు తెలిపితే అప్పటినుంచి కొండపైకి వెళ్లి దర్శనం చేసుకునే వారికి లైవ్ వెదర్ అప్డేట్స్ వస్తూనే ఉంటాయి. దీంతో భక్తులు వాతావరణ సూచనలకు అనుకూలంగా దర్శనం ప్లాన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ చాట్ బాక్స్ కూడా ఐఎండి శాఖకు కనెక్ట్ అయి ఉంటుంది. ఒకవేళ కొండపై భారీగా వర్షాలు పడుతుంటే భక్తులకు వెంటనే అలర్ట్ పంపిస్తుంది. ఎక్కడ ఆగితే మంచిదో కూడా సూచిస్తుంది. ఇది కూడా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ఏ భక్తులు ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎవరికీ ఇబ్బంది కలుగుతుంది? ఎవరు ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకోవచ్చు కూడా. ఈ సీజన్లో కోట్లాదిమంది భక్తులు పోటెత్తే శబరిమల కొండపై ఇలాంటి సమాచారం ఇవ్వడం చాలా మంచిది అంటున్నారు అయ్యప్ప భక్తులు. ముందస్తు సమాచారం ఉంటే ఒకేసారి కొండపైకి వెళ్లకుండా%ొ% రద్దీ ఏర్పడకుండా, తొక్కిసలాటలు జరగకుండా చూసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## చిరుతను పట్టుకుని గొంతునులిమి చంపేసిన గ్రామస్తులు.. షాకింగ్ వీడియో వైరల్

అక్కడున్న కొందరు వ్యక్తులు ఇదంతా తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. అనంతరం సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేయటంతో అది కాస్త వైరల్‌గా మారింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పలువురిపై దాడి చేసి గాయపరిచిన చిరుతపులిని స్థానికులు పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి గొంతుకోసి చంపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మహరాజ్‌గంజ్ జిల్లాలో చోటుచేసుకుంది. నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్దా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో డిసెంబర్3న చిరుతపులి కనిపించగా, దానిని కొందరు యువకులు వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది.కాగా, కొందరు యువకులు ఆ నదిలోకి దూకారు. వృద్ధాప్యం వల్ల అనారోగ్యంతో ఉన్న ఆ చిరుతను పట్టుకున్నారు. దానిని బయటకు తీసుకువచ్చారు. ఆ తర్వాత కొందరు యువకులు ఆ చిరుత గొంతు నొక్కి చంపేశారు.. అక్కడున్న కొందరు వ్యక్తులు ఇదంతా తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. అనంతరం సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేయటంతో అది కాస్త వైరల్‌గా మారింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అటవీశాఖ అధికారులు స్పందించారు.

## ఏడేళ్ల చిన్నారి పాడిన పాటకు భావోద్వేగానికి గురైన కేంద్ర హోంమంత్రి అమితి షా

మిజోరాంకు చెందిన యువ గాయని ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహామి హనమతే 2020లో 'మా తుఝే సలాం' పాట వీడియో వైరల్ అయినప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఆమె అద్భుతమైన స్వరం, దేశభక్తి స్ఫూర్తి ప్రతిచోటా ఆమెకు ప్రశంసలు తెచ్చిపెట్టాయి. తాజాగా కేంద్ర మంత్రి అమిత్ షా మిజోరం పర్యటనలో మరోసారి చిన్నారి వందేమాతరం పాట పాడారు.

ఏడేళ్ల చిన్నారి పాడిన పాటకు భావోద్వేగానికి గురైన కేంద్ర హోంమంత్రి అమితి షా

%ఐజ్వాల్‌లో మిజోరాంకు చెందిన ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహామి హనమతే వందేమాతరం పాడటం విని కేంద్ర హోంమంత్రి అమిత్ షా భావోద్వేగానికి గురయ్యారు. అమిత్ షా ఈశాన్య రాష్ట్రాల పర్యటన సందర్భంగా మిజోరాంకు చెందిన 7 ఏళ్ల ప్రతిభావంతులైన గాయని ఎస్తేర్ లాల్దుహమ్మి హనమతేకు శనివారం గిటార్ బహుమతిగా ఇచ్చారు. అమిత్ షా ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, భారతదేశం పట్ల ప్రేమ మనందరినీ కలుపుతుందని రాసుకొచ్చారు. ఏడేళ్ల చిన్నారికి భారతమాత పట్ల ఉన్న ప్రేమ ఆమె పాటలో ప్రతిబింబిస్తుందని, దానిని వినడం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని షా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్‌లో రాశారు.

మిజోరాం యువ గాయని హనామతే 2020లో 'మా తుజే సలాం' పాట వీడియో వైరల్ అయినప్పుడు దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఆమె శక్తివంతమైన స్వరం, దేశభక్తి స్ఫూర్తి ప్రతిచోటా ఆమెకు ప్రశంసలు తెచ్చిపెట్టాయి. చిన్నారికి మిజోరాం ప్రభుత్వం నుండి అనేక అవార్డులు అందుకుంది. వాటిలో గవర్నర్ నుండి ప్రత్యేక ప్రశంస కూడా ఉంది.

%కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం(మార్చి 14) నుండి మూడు రోజుల పాటు అస్సాంలో పర్యటిస్తున్నారు. అయితే, మార్చి 15, శనివారం, ఆయన మిజోరంను సందర్శించారు. అక్కడ అస్సాం రైఫిల్స్ భూమిని మిజోరం ప్రభుత్వానికి బదిలీ చేయడానికి ఏర్పాటు చేసిన భూ బదిలీ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ, అస్సాం రైఫిల్స్ ప్రజలకు సేవ చేస్తున్నందుకు ప్రశంసలు కురిపించారు. "సోదరభావం ద్వారా భద్రత అనే మార్గదర్శక సూత్రం ద్వారా అస్సాం రైఫిల్స్ మిజోరాం ప్రజలకు సేవ చేశారు" అని అమిత్ షా ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ప్రజల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తన భూమిలో గణనీయమైన భాగాన్ని అప్పగించడం ద్వారా ఆ దళం ప్రజల పట్ల నిబద్ధతలో ఒక ఆదర్శప్రాయమైన ప్రమాణాన్ని నెలకొల్పింది.

మిజోరం అభివృద్ధికి భారత ప్రభుత్వం నిబద్ధతలో అస్సాం రైఫిల్స్ ప్రధాన కార్యాలయాన్ని సెంట్రల్ ఐజ్వాల్ నుండి జోఖావ్సాంగ్‌కు మార్చడం ఒక ముఖ్యమైన మైలురాయి అని అమిత్ షా అన్నారు. దీని వల్ల కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, మిజో ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యతకు ప్రతీక అని ఆయన అన్నారు.

మిజో ప్రజలు 35 సంవత్సరాలకు పైగా పునరావాసం కోరుతున్నారు. 30-35 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ డిమాండ్ ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం కారణంగా నెరవేరబోతోందని ఆయన అన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు, మిజో ప్రజల పట్ల భారత ప్రభుత్వ బాధ్యతకు చిహ్నం. ఈశాన్య ప్రాంతంలో అభివృద్ధి, ఐక్యతను ప్రోత్సహించడానికి మోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో పర్యాటకం, సాంకేతికత, వ్యవసాయం, వ్యవస్థాపకత వంటి వివిధ రంగాలలో ఎలా పరివర్తన చెందిందో అమిత్ షా వివరించారు.

# గృహాలకు ఉచిత విద్యుత్ పథకానికి విశేష స్పందన.. 1.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్..

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి విశేష స్పందన లభిస్తోంది. మన దేశంలోని పౌరుల ఇళ్ళకు ఉచిత విద్యుత్ ను అందించేందుకు ప్రవేశ పెట్టిన పథకం. ఈ పథకాన్ని న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ పథకంతో దేశంలో కోటి ఇళ్లలో సౌర ఫలకాలను అమర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. అప్పుడు ప్రభుత్వం విద్యుత్ కోసం చేస్తున్న ఖర్చు ఏడాదికి సుమారు 75,000 కోట్ల రూపాయలు అదా అవుతుందని కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ వెల్లడించారు.%ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఇళ్ళపై, తమ పైకప్పులపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ అందించనున్నారు. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40% వరకు సబ్సిడీ ఇస్తున్నారు. ఈ పథకం గురించి కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ దేశంలో దాదాపు 1.45 కోట్ల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని, 6.34 లక్షల ఇన్‌స్టాలేషన్‌లు పూర్తయ్యాయని పార్లమెంటులో ఒక ప్రకటనలో తెలిపారు. 75,021 కోట్ల బడ్జెట్‌తో 2027 ఆర్థిక సంవత్సరం నాటికి రెసిడెన్షియల్ సెక్టార్‌లో 1 కోటి రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్‌లను సాధించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం మొదలు పెట్టగా..కేవలం పది నెలల్లోనే ఏకంగా 1.45 కోట్ల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ పార్లమెంటుకు తెలిపారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న దరఖాస్తుల్లో 26.38 లక్షల పరిశీలించినట్లు 6.34 లక్షల రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లను పూర్తి చేసినట్లు కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 3.66 లక్షల మంది దరఖాస్తుదారులకు సబ్సిడీ ఇచ్చారు. అంతేకాదు ఇక నుంచి క్రమం తప్పకుండా 15 నుంచి 21 రోజులలోపు విడుదల చేస్తామని కొత్త , పునరుత్పాదక ఇంధనం.. విద్యుత్ శాఖ మంత్రి తెలిపారు.అధికారిక సమాచారం ప్రకారం, ఈ కార్యక్రమం కింద



గుజరాత్‌లో గరిష్టంగా 2,86,545 సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు జరిగాయి. 1,26,344 ఇన్‌స్టాలేషన్‌లతో మహారాష్ట్ర తర్వాతి స్థానంలో ఉండగా, 53,423 ఇన్‌స్టాలేషన్‌లతో ఉత్తరప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసే మార్గంలో ఏవైనా సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో మంత్రిత్వ శాఖ %=జుజ%, డిస్కమ్‌లు , విక్రేతలతో సహా అన్ని వాటాదారులతో భాగస్వామ్యం కలిగి ఉందని నాయక్ చెప్పారు.ఈ పథకం కింద కేంద్రం ఒక్కో కిలోవాట్ కు రూ.30 వేలు సబ్సిడీని ఇస్తుంది. రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు రాయితీ ఇస్తుంది. అంటే 3 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ లను ఏర్పాటు చేసుకుంటే రూ.1.45 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు ఇస్తుంది.. మిగిలిన డబ్బులను బ్యాంకులు రుణంగా ఇస్తాయి.

# ప్రతి సంవత్సరం టిక్కెట్లపై రైల్వే ఎంత సబ్సిడీ ఇస్తుందో తెలుసా.. లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన

**న్యూఢిల్లీ:** ప్రతి టికెట్‌పై 46 శాతం రాయితీతో భారతీయ రైల్వే అన్ని వర్గాల ప్రయాణికులకు ప్రతి సంవత్సరం రూ. 56,993 కోట్ల మొత్తం సబ్సిడీని ఇస్తుందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.%భారతీయ రైల్వేలు ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణికులకు మొత్తం రూ.56,993 కోట్ల సబ్సిడీని అందజేస్తున్నాయి. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రతి టికెట్‌పై రైల్వే దాదాపు 46 శాతం రాయితీ ఇస్తోందని తెలిపారు.రైల్వే టిక్కెట్లలో తగ్గింపుకు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా, అశ్విని వైష్ణవ్ సభలో మాట్లాడుతూ, భారతీయ రైల్వే ప్రతి సంవత్సరం అన్ని వర్గాల ప్రయాణీకులకు మొత్తం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో ప్రతి టికెట్‌పై 46 శాతం తగ్గింపు ఇస్తారు. లోక్‌సభలో ఆయన సమాధానం ఇస్తూ.. టికెట్ ధర రూ. 100 అయితే రైల్వే శాఖ మాత్రం రూ.54 మాత్రమే వసూలు చేస్తుందన్నారు. అంటే ప్రయాణీకుడికి 46 శాతం తగ్గింపు లభిస్తుందని స్పష్టం చేశారు.వేగవంతమైన రైలు సేవలకు సంబంధించిన మరో ప్రశ్నకు అశ్వని వైష్ణవ్ స్పందిస్తూ, రైల్వే ఇప్పటికే భుజ్ %-% అహ్మదాబాద్ మధ్య నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవను ప్రారంభించిందని,దాని మెరుగైన సేవ కారణంగా ప్రయాణీకులలో సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. నమో భారత్ ర్యాపిడ్ రైలు భుజ్ %-% అహ్మదాబాద్ మధ్య 359 కిలోమీటర్ల దూరాన్ని 5 గంటల 45 నిమిషాల్లో అధిగమించడం ద్వారా ఇంటర్‌సిటీ కనెక్టివిటీని మెరుగుపరిచిందని రైల్వే మంత్రి తెలిపారు. నేటి అధునిక యుగంలో భారతీయ రైల్వే ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించడంతోపాటు ప్రజలకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



తెలిపారు. సరసమైన ధరలో సులభమైన ప్రయాణాన్ని అందించడం ప్రభుత్వ మొదటి ప్రయత్నం అన్న ఆయన, అందుకే భారతీయ ప్రజలకు 46 శాతం సబ్సిడీతో సేవలు అందిస్తోందని వెల్లడించారు. అంతకుముందు, కేరళలో రైల్వే ప్రాజెక్టు కోసం భూసేకరణ నిరసిస్తూ ధర్నాకు కూర్చోవాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ భావించారు. థరూర్ నియోజకవర్గం తిరువనంతపురంలోని నెమోమ్ రైల్వే టెర్మినల్ ప్రాజెక్టుపై ఓ ప్రశ్నకు సమాధానంగా మంత్రి వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో శశిథరూర్ ప్రాజెక్టు జాప్యం, నిధులు సరిపోవడంపై మాట్లాడారు. వైష్ణవ్ స్పందిస్తూ, పెద్ద నగరాలు, జంక్షన్‌లలో రద్దీని తగ్గించడం, కొత్త టెర్మినల్స్ నిర్మించడం, రాబోయే 50 ఏళ్ల డిమాండ్‌లు, అవసరాలకు అనుగుణంగా వాటి రూపకల్పనపై ఎక్కువ దృష్టి పెట్టడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వైష్ణవ్ చెప్పారు.

# హరిద్వార్ వెళ్తున్నారా..? గంగాలో మునిగితే అంతే సంగతి..! పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏం చెబుతుందంటే..



కేవలం గంగాజలంతో స్నానం చేయడం వల్ల మన శరీరంలోని రోగాలు నయమవుతాయి.. క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు.అలాంటిది గంగాజలం తీసుకుని 10 ఏళ్ల తర్వాత తనిఖీ చేస్తే అందులో ఎలాంటి కల్మషం కనిపించదని చెబుతుంటారు. గంగాజలాల స్వచ్ఛతకు సంబంధించి బయటకు వస్తున్నదంతా..హరిద్వార్‌లోని గంగా జలం తాగడానికి పనికి రాదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) తెలిపింది. హరిద్వార్‌లోని గంగా నది నీటి నాణ్యత కేటగిరీ 'బి' స్థాయికి పడిపోయిందని ఉత్తరాఖండ్ కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. భక్తులు స్నానానికి మాత్రమే ఆ నీటిని వినియోగించుకోవచ్చని సూచించింది. ప్రతి నెల 8 ప్రాంతాల్లో పీసీబీ నీటి పరీక్షలు నిర్వహిస్తోంది.%ఖఖూజదీ% ప్రాంతీయ అధికారి రాజేంద్ర సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఉత్తరాఖండ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రతి నెలా ఉత్తరప్రదేశ్ సరిహద్దులో హరిద్వార్ చుట్టూ ఎనిమిది ప్రదేశాలలో గంగా జలాన్ని పరీక్షిస్తుంది. ఇటీవలి పరీక్షల్లో నవంబర్ నెలకు సంబంధించిన గంగా నది నీరు 'బి' కేటగిరీగా తేలింది. నది నీటిని ఐదు కేటగిరీలుగా విభజిస్తారు.

ఇందులో 'ఎ' అతి తక్కువ విషపూరితమైనది. అంటే క్రిమిసంహారక తర్వాత నీటిని తాగడానికి వనరుగా ఉపయోగించవచ్చు. ఇక 'ఇ' అత్యంత విషపూరితమైనది.

అధికారులు తెలిపిన వివరాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నీటి నాణ్యతను 5 కేటగిరీలుగా విభజించింది. నాలుగు పారామితుల కరిగిన ఆక్సిజన్, బయోలాజికల్ ఆక్సిజన్ మొత్తం కోలిఫాం బ్యాక్టీరియా) ఆధారంగా గంగా నది నీటి నాణ్యత 'బి' కేటగిరీలో ఉన్నట్లు గుర్తించారు. అంటే గంగా జలం స్నానానికి అనుకూలంగా ఉంటుంది.నీటి కాలుష్యంపై స్థానిక పూజారి ఉజ్వల్ పండిట్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. మానవ వ్యర్థాల వల్ల గంగాజల స్వచ్ఛత దెబ్బతింటుందని అన్నారు. కేవలం గంగాజలంతో స్నానం చేయడం వల్ల మన శరీరంలోని రోగాలు నయమవుతాయి.. క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు.అలాంటిది గంగాజలం తీసుకుని 10 ఏళ్ల తర్వాత తనిఖీ చేస్తే అందులో ఎలాంటి కల్మషం కనిపించదని చెబుతుంటారు. గంగాజలాల స్వచ్ఛతకు సంబంధించి బయటకు వస్తున్నదంతా మానవ వ్యర్థాల వల్లేనని, దానిని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |

# వ్యాపారం

## జాక్‌పాట్ కొట్టిన గోల్డ్ బాండ్స్ ఇన్వెస్టర్లు.. మూడింతల లాభం!




ముందస్తు ప్లాన్ తో ఎనిమిది సంవత్సరాల క్రితం సావరిన్ గోల్డ్ బాండ్లను కొనుగోలు చేసినవారికి ఇన్వెస్టర్లు జాక్‌పాట్ కొట్టేశారు. గ్రాము ధర నిర్ణయించేందుకు రిడెంప్షన్‌కు ముందు వారం 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన.. పెట్టుబడిదారులు భారీ లాభాలను ఆర్జించారు. మార్చి 2017లో ఈ బాండ్ జారీ సమయంలో గ్రాముకు రూ. 2,943 చొప్పున కొనుగోలు చేసిన బంగారం.. ఇప్పుడు గ్రాముకు రూ. 8,624కి చేరుకుంది. అంటే ఈ పెట్టుబడిదారులు 3 రెట్లు ఎక్కువ రాబడిని పొందారు. ఇది 193% భారీ పెరుగుదలను చూపుతుంది.

2016-17 సిరీస్ %×ఎ% బాండ్లకు సంబంధించిన రిడెంప్షన్ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తాజాగా ప్రకటించింది. మార్చి 17ను మెచ్యూర్ తేదీగా నిర్ణయించింది. దీంతో అప్పట్లో పెట్టుబడులు చేసిన వారు దాదాపు మూడింతలు లాభం పొందనున్నారు. ఇదిలా ఉండగా, దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఈ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటి కాలపరిమితి 8 సంవత్సరాలు. 2017లో మార్చిలో జారీ చేసిన నాలుగో విడత బాండ్లకు మెచ్యూరిటీ ధరను తాజాగా ఆర్‌బీఐ ప్రకటించింది. అప్పట్లో గ్రాము రూ.2,943 చొప్పున బాండ్లు జారీ చేయగా.. తాజా ధరను రూ.8624గా పేర్కొంది. అంటే అప్పట్లో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు దాదాపు రూ.3 లక్షలు లాభం రానుంది.

సావరిన్ గోల్డ్ బాండ్లు అనేవి భారత ప్రభుత్వం ఆర్బీఐ ద్వారా జారీ చేసే ప్రభుత్వ బాండ్లు. వీటిని గ్రాము ప్రాతిపదికన కొనుగోలు చేస్తారు. మెచ్యూరిటీ తర్వాత వీటిని నగదు రూపంలో రీడీమ్ చేస్తారు. సావరిన్ గ్యారెంటీ ఉంటుంది. అందుకే పెట్టుబడిదారులు ఎలాంటి డిఫాల్ట్ ప్రమాదంలో ఉండరు.

ావరిన్ గోల్డ్ బాండ్‌లను మెచ్యూరిటీకి ముందు సెకండరీ మార్కెట్లో విక్రయిస్తే, వాటి హోల్డింగ్ వ్యవధిని బట్టి మూలధన లాభాల పన్ను విధిస్తారు. ఇటీవలి నిబంధనల ప్రకారం.. 12 నెలల కంటే ఎక్కువ కాలం పాటు ఉంచుకుంటే మూలధన లాభాలపై దీర్ఘకాలిక పన్ను విధించబడుతుంది. ఎటువంటి ఇండెక్సేషన్ ప్రయోజనాలు లేకుండా 12.5 శాతం పన్ను విధిస్తారు. లేకపోతే వాటికి స్లాబ్ రేట్ల వద్ద స్వల్పకాలిక మూలధన లాభాలుగా పన్ను విధిస్తారని నిపుణులు చెబుతున్నారు.

## మీరు సెకండ్ హ్యాండ్ కారు తీసుకుంటున్నారా? ఇవి చెక్



కొంతమంది కారును కొనుగోలు చేసే ముందు డ్రైవింగ్‌ను ఫర్‌ఫెక్ట్ చేసుకునేందుకు సెకండ్ హ్యాండ్ కారు కొంటుంటారు. కొత్త కారు కొనేంత బడ్జెట్ లేకపోవడంతో కొందరు వాడిన కారును కూడా కొంటారు. భారతదేశంలో కొత్త కార్లతో పాటు యూజ్డ్ కార్ మార్కెట్ కూడా అభివృద్ధి చెందుతోంది..

ఈ రోజుల్లో కారు కొనేందుకు సామాన్యుడు సైతం ఇష్టపడుతున్నాడు. కొత్త కారు కొనాలంటే బడ్జెట్ లేని వారు సెకండ్ హ్యాండ్ కారును కొంటున్నారు. ఎందుకంటే లక్షన్నర, రెండు లక్షల్లోని మంచి కారు లభిస్తోంది. అయితే మీరు సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేస్తున్నారంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. అన్ని విషయాలను పరిశీలించిన తర్వాతే సెకండ్ హ్యాండ్ కారును కోనాలని, లేకుంటే నష్టాల్లో కూరుకుపోతారని నిపుణులు చెబుతున్నారు.కారు పరిస్థితిని తనిఖీ చేయండి: ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు దాని పరిస్థితిని తనిఖీ చేయండి. మీకు కారు సాంకేతిక అంశాల గురించి మంచి అవగాహన ఉంటే, మీరు పాత కారును క్షుణ్ణంగా తనిఖీ చేయవచ్చు. లేకపోతే మీరు మంచి, నమ్మకమైన మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. బయటి నుండి పాత కారు అందంగా కనిపించవచ్చు. కానీ మంచి మెకానిక్ కారు చిన్న, పెద్ద లోపాలను బహిర్గతం చేయవచ్చు.ఇంజిన్, గేర్‌బాక్స్‌ని తనిఖీ చేయండి: కారు ఇంజిన్, గేర్‌బాక్స్ పరిస్థితి చాలా ముఖ్యం. ఇంజిన్ శబ్దం, ఆయిల్ లీక్‌లు, గేర్ షిఫ్టింగ్ సాఫీగా ఉందా అనే విషయాలను పరిశీలించడం చాలా ముఖ్యం.

కారు బాడీ, రంగు: కారు బాడీ, రంగుపై శ్రద్ధ వహించండి. ఏదైనా అసాధారణ డెంట్‌లు, గీతలు, రంగు సమస్యలుంటే కారు రిపేర్ చేయబడి ఉండవచ్చు. పెయింట్ నాణ్యతను సరిగ్గా తనిఖీ చేయండి. అది పెయింట్ చేయబడిన కారు అయితే గతంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అలాగే కారులోని విడిభాగాలు అసలైనవా కాదా అనేది చూడాలి.ఇంధన కోట్: ఈ రోజుల్లో చాలా మంది తమ కార్లలో సిఎన్‌జిని ఇంధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇది కారు ఆర్సీలో నమోదై ఉండదు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసేటప్పుడు అది పనిచేసే ఇంధనాన్ని ఆర్‌సిలో పేర్కొనాలని గుర్తుంచుకోండి. తద్వారా మీరు భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు.సైలెన్సర్ పొగ తనిఖీ: వాహనం సైలెన్సర్ నుండి వచ్చే పొగపై శ్రద్ధ వహించండి. సైలెన్సర్ నుండి నలుపు లేదా నీలం రంగు పొగ వస్తుంటే ఇంజిన్‌లో కొంత లోపం ఉండవచ్చు. ఇంజిన్‌లో ఆయిల్ లీకేజీ సమస్య కారణంగా పొగ రంగు నలుపు లేదా నీలం కావచ్చు. టెస్ట్ డ్రైవ్ సమయంలో మీతో పాటు పరిజ్ఞానం ఉన్న మెకానిక్‌ను తీసుకెళ్లడం మంచిది.

# క్రీడలు

## స్టార్ హీరో కోసం 3 స్క్రిప్ట్‌లు రెడీ చేసిన టీమిండియా క్రికెటర్! ఎవరో తెలిస్తే షాక్ అవుతారు



స్టార్ హీరో కోసం 3 స్క్రిప్ట్‌లు రెడీ చేసిన టీమిండియా క్రికెటర్! ఎవరో తెలిస్తే షాక్ అవుతారువరుణ్ చక్రవర్తి, ప్రముఖ క్రికెటర్, తనకు ఇష్టమైన నటుడు విజయ్ కోసం రెండు మూడు కథలు రాశాడని వెల్లడించాడు. క్రికెట్ మరియు సినిమా రంగాలపై ఉన్న అతని మక్కువను ఇది ప్రతిబింబిస్తుంది. అయితే, విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించడంతో ఆ కథల భవిష్యత్తు అనిశ్చితంగా ఉంది. భవిష్యత్తులో వేరే హీరోతో ఈ కథలను సినిమాగా తెరకెక్కించే అవకాశం ఉంది.%ఇండియాలో క్రికెట్, సినిమా ఈ రెండు రంగాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. క్రికెటర్లను, సినిమా హీరోలను చాలా మంది యువత రోల్ మోడల్స్‌లా భావిస్తూ ఉంటారు. మరికొంత మంది వాళ్లను డెమీ గాడ్స్‌లా కొలుస్తారు. ఇక క్రికెట్, సినిమా కలిస్తే ఆ జోడీ అదిరిపోతుంది. ఈ ఆలోచన నుంచి పుట్టిందే ఐపీఎల్ కూడా. బాలీవుడ్ స్టార్స్‌తో ఐపీఎల్‌లో ఫ్రాంచైజీలు కొనిచ్చి.. సినిమా, క్రికెట్‌ను మిక్స్ చేశానంటూ ఐపీఎల్ తొలి ఛైర్మన్ లలిత్ మోదీ గతంలో ప్రకటించారు. అయితే తాజాగా ఓ టీమిండియా క్రికెటర్.. మరో అడుగు ముందుకు వేసి.. ఓ స్టార్ హీరో కోసం ఏకంగా రెండు, మూడు కథలు సిద్ధం చేసినట్లు వెల్లడించాడు.ఆ క్రికెటర్ మరెవరో కాదు మిస్టరీ స్పిన్నర్ వరణ్ చక్రవర్తి. ఇటీవలె ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన కనబర్చడంతో పాటు ఐపీఎల్‌కు సిద్ధం అవుతున్న తరుణంలో వరుణ్ ఆసక్తికర స్టేట్‌మెంట్ ఇచ్చాడు. తానకు తలపతి విజయ్ అంటే చాలా ఇష్టమని, అతన్ని మైండ్‌లో పెట్టుకొని ఓ రెండు, మూడు స్క్రిప్ట్‌లు కూడా రాసుకున్నట్లు వరుణ్ చక్రవర్తి తెలిపాడు. వరుణ్‌కు క్రికెట్‌తో పాటు సినిమాలంటే కూడా పిచ్చి. గతంలో ఒకటీ రెండు సినిమాల్లో కూడా నటించాడు. ఆ పిచ్చితోనే విజయ్ కోసం కథలు కూడా రాసుకున్నాడంటా.ఈ విషయాన్ని అతనే స్వయంగా వెల్లడించాడు. మరి ఆ కథలు ఇప్పుడు విజయ్‌కి చెప్పిన పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. ఎందుకంటే.. విజయ్ ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. టీవీకే పార్టీ స్థాపించి, తన జీవితం ఇక ప్రజా సేవకే అంకితం, సినిమాలు ఇకపై చేయనని విజయ్ స్పష్టం చేశాడు. సో.. వరుణ్ రాసుకున్న కథలు అలాగే మిగిలి పోనున్నాయి.

## గత్తర లేపిన సూపర్ ఓవర్ డ్రామా!



2025 మలేషియా ముక్కోణపు సిరీస్‌లో బహ్రెయిన్, హాంకాంగ్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. సాధారణ మ్యాచ్ టై అయ్యిన తర్వాత, సూపర్ ఓవర్‌లో బహ్రెయిన్ 0 పరుగులకే ఆలౌట్ కావడం క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటనగా నిలిచింది. హాంకాంగ్ బ్యాటర్ బాబర్ హయత్ మూడు బంతుల మిగిలి ఉండగానే తన జట్టుకు విజయం అందించాడు. ఈ విజయంతో హాంకాంగ్ పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి ఎగబాకింది.సిరీస్‌లో బహ్రెయిన్ జట్టు అపూర్వమైన రికార్డును సృష్టించింది. హాంకాంగ్‌తో జరిగిన ఐదో మ్యాచ్‌లో సూపర్ ఓవర్ వరకు సాగిన పోరులో బహ్రెయిన్ ఒక్క పరుగు కూడా చేయలేకపోయింది! ఇది అంతర్జాతీయ %ట%20 క్రికెట్‌లో చాలా అరుదుగా కనిపించే సంఘటన. బహ్రెయిన్ కెప్టెన్ అహ్మర్ బిన్ నాసిర్, బ్యాట్స్‌మన్ సోహైల్ అహ్మద్ ఇద్దరూ హాంకాంగ్ ఆఫ్-స్పిన్నర్ ఎహ్సాన్ ఖాన్ బౌలింగ్‌లో డకౌట్‌గా వెనుదిరిగారు. హాంకాంగ్ జట్టు బ్యాటర్ బాబర్ హయత్ ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగానే అవసరమైన పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు.

ఈ విజయంతో హాంకాంగ్ ట్రై-సిరీస్‌లో రెండో గెలుపు సాధించింది. మరుసటి రోజు మలేషియాపై మరో భారీ విజయం నమోదు చేసి, పాయింట్ల పట్టికలో రెండవ స్థానాన్ని దక్కించుకుంది. మరోవైపు, బహ్రెయిన్ ఇప్పటికీ నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో ఆరు పాయింట్లు సాధించి పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది.మార్చి 14న కౌలాలంపూర్‌లోని బయుమాస్ ఓవల్ వేదికగా జరిగిన మలేషియా ముక్కోణపు %ట20×% సిరీస్ ఐదో మ్యాచ్‌లో బహ్రెయిన్ %-% హాంకాంగ్ జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మొదట బహ్రెయిన్ బౌలర్లు హాంకాంగ్‌ను కేవలం 129/7 పరుగులకే పరిమితం చేశారు. బౌలింగ్ విభాగంలో రిజ్వాన్ బట్ రెండు వికెట్లు పడగొట్టగా, అలీ దావూద్, ఇమ్రాన్ అన్వర్, అబ్దుల్ మజీద్ తలా ఒక వికెట్ తీశారు.హాంకాంగ్ బ్యాటింగ్‌లో షాహిద్ వాసిఫ్ 31 పరుగులు చేసి జట్టును నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. కానీ, అవతలి ఎండ్‌లో వరుసగా వికెట్లు కోల్పోవడం వల్ల స్కోరు ఎక్కువగా పెరగలేదు.బహ్రెయిన్ బౌలర్ల అద్భుత ప్రదర్శన తర్వాత, వారి బ్యాటింగ్ ఆశించిన స్థాయిలో రాణించలేదు. 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బహ్రెయిన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 129 పరుగులకే పరిమితమైంది, ఫలితంగా మ్యాచ్ టై అయింది. ప్రశాంత్ కురుప్ 37 బంతుల్లో 31 పరుగులు చేయగా, కెప్టెన్ అహ్మర్ బిన్ నాసిర్ కేవలం 24 బంతుల్లో 36 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అయితే, యాసిమ్ ముర్తజా మూడు వికెట్లు తీసి బహ్రెయిన్ బ్యాటింగ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేశాడు.మ్యాచ్ టై అయిన నేపథ్యంలో, విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ ఆడించారు. కానీ, ఇది బహ్రెయిన్‌కు దారుణమైన అనుభవంగా మారింది. ఎహ్సాన్ ఖాన్ బౌలింగ్‌లో బహ్రెయిన్ కెప్టెన్ అహ్మర్ బిన్ నాసిర్, సోహైల్ అహ్మద్ %-% ఇద్దరూ డకౌట్ అయ్యారు! ఫలితంగా, బహ్రెయిన్ సూపర్ ఓవర్‌లో 0 పరుగులకే ఆలౌట్ అయింది, ఇది క్రికెట్ చరిత్రలో అరుదైన సంఘటన. అంతలోనే హాంకాంగ్ బ్యాటింగ్‌కు దిగింది. బాబర్ హయత్ ఒక్కరే చాలు అన్నట్లుగా బ్యాటింగ్ చేసి, ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగానే విజయం అందించాడు.

# పసిడి పరుగులు ఎందాకా? రూ. లక్షను టచ్ చేసి ఆగుతుందా..?

పసిడి పరుగులు ఆగట్లేదు. ఊహించిన దానికంటే వేగంగా పరిగెడుతోంది. ఇటీవలె తొలిసారి 90 వేల రూపాయల మార్కు తాకి, ఆల్ టైమ్ హైని టచ్ చేసింది గోల్డ్. నేను మాత్రం తక్కువ తిన్నానా అన్నట్లు వెండి కూడా పరుగులు తీస్తోంది. ఈ పసిడి పరుగులు ఎందాకా? లక్షను టచ్ చేసి ఆగుతుందా? ఇంకా ముందుకు సాగుతుందా?పసిడి పరుగులకు కామాలే తప్ప ఫుల్‌స్టాప్ పడడం లేదు. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్, కొత్త రికార్డులు సృష్టిస్తోంది. అమెరికా మార్కెట్‌లో ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 3,000 డాలర్లు పలుకుతోంది. మన దేశంలోనూ పసిడి జోరు అలాగే కనిపిస్తోంది. బంగారం రేట్లు ఇంతలా భగ్గుమనడానికి కారణం ఇద్దరే ఇద్దరూ. ఒకళ్లేమో తమ నిర్ణయాలతో బంగారం రేట్లు పెరగడానికి కారణమవుతున్నారు. మరొకరు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో అడ్డగోలుగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారని బులియన్ మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

గత ఏడాదికాలంలో గోల్డ్ రేటు 38 శాతం పెరిగింది. అంటే ఏడాది కిందట బంగారం కొన్నవారికి ఇప్పుడు 38 శాతం లాభం వచ్చినట్లే లెక్క. ఎల్లో మెటల్ అడ్డూ అదుపు లేకుండా పరిగెత్తడానికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఆయన తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో బంగారం రేటు ఇంకా పెరుగుతుందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఇక ఈ వార్త రాసే సమయానికి బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

% ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఆగకపోవడం.. ఇలాంటివన్నీ అగ్నికి ఆజ్యం పోసినట్లు బంగారం ధరలు భగ్గుమనేలా చేస్తున్నాయంటున్నారు నిపుణులు. ఇక ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ధరలు, కరెన్సీ బలహీనత కూడా గోల్డ్ రేట్లు పెరగడానికి ఊతం ఇస్తున్నాయి. ఇండియా, చైనా సెంట్రల్ బ్యాంకులు పోటీ పడి మరీ ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బంగారం కొనడం కూడా దాని రేట్లకు రెక్కలు వచ్చేలా చేస్తోంది.

ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక, 2025లో గోల్డ్ రేట్లు పెరుగుతాయని, పది గ్రాముల బంగారం రేటు.. లక్ష మార్క్‌ని టచ్ చేస్తుందని నిపుణులు లెక్కలు కట్టారు. దానికి కొంత సమయం పడుతుందని భావించారు. అయితే అనుకున్న దానికంటే వేగంగా బంగారం రేట్లు పెరుగుతుండడం, అది కూడా



స్వల్ప కాలంలోనే పెరుగుతుండడం, పరిశీలకులను కూడా ఆశ్చర్యపరుస్తోంది. బంగారం రేటు ఇంత త్వరగా 89 వేల రూపాయలను టచ్ చేస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. ఇక అది 90 వేలు, లక్ష మార్కును కూడా టచ్ చేసే అవకాశం లేకపోలేదంటున్నారు నిపుణులు.అమెరికా దిగుమతులపై భారీగా పన్నులు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం%ో% ప్రపంచ వాణిజ్యాన్ని అనిశ్చితిలోకి నెట్టింది. ఇప్పటికే చైనా దిగుమతులపై సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడి నుంచి వస్తున్న ఈ వరుస వార్నింగుల నేపథ్యంలో, సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి బంగారం కొనుగోళ్లకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు పెరుగుతున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

నిరంతర ఆర్థిక అనిశ్చితులు, అధిక ద్రవ్యోల్బణ రేట్లు బంగారం ఆకర్షణను మరింత పెంచాయి. చారిత్రాత్మకంగా ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యాలకు వ్యతిరేకంగా బంగారం ఒక రక్షణగా నిలిచింది. ప్రపంచ మార్కెట్లు బలహీనమైన ఆర్థిక పరిస్థితులు, సంభావ్య మాంద్యం భయాలతో పోరాడుతున్నందున, పెట్టుబడిదారులు భద్రతా బంగారం ఆఫర్లను కోరుకుంటున్నారు. బలహీనమైన ఆర్థిక వృద్ధి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న ఖర్చుల కలయిక బంగారం సురక్షితమైన స్వర్గధామంగా దాని స్థానాన్ని బలోపేతం చేసింది.

అధిక వడ్డీ రేట్లు, బలమైన %ఖూ% డాలర్ వంటి సాంప్రదాయకంగా ప్రతికూల కారకాలు ఉన్నప్పటికీ బంగారం ర్యాలీ కొనసాగుతోంది. అయినప్పటికీ, ప్రపంచ డిమాండ్, ముఖ్యంగా చైనా నుండి ఒత్తిళ్లను అధిగమించింది. పెట్టుబడి డిమాండ్ పెరుగుతూనే ఉంటే ఔన్సుకు 3,500 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. విశ్లేషకులు ఇప్పుడు బంగారం కొత్త ఎత్తులకు చేరుకుంటుందని ఊహిస్తున్నారు. 1980 నుండి ద్రవ్యోల్బణం-సర్దుబాటు చేసిన గరిష్ట స్థాయి 3,800 డాలర్ల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, ప్రస్తుత పథం బంగారం కొనసాగుతున్న ఆర్థిక, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య దాని చారిత్రాత్మక పెరుగుదలను కొనసాగించవచ్చని సూచిస్తుంది. ప్రతీకార సుంకాల పేరుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రంకెలు వేసినంత కాలం%ో%గోల్డ్ రేటుకు సంబంధించిన అంకెలు పైపైకే వెళతాయంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బంగారం రేట్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్

## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం

కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబడినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూం% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్స్ను 10ఐ7



ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.

**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి.

చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ఫ్లెమ్ ఫ్లెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువుగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువుగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటునియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువుగా వచ్చి పూలు ఎక్కువుగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువుగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.